తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 278, పేజీలు : 12 వెల : 6.50



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM
8-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 278, పేజీలు : 12 వెల : 6.50

యుపిలో మహిళలపై విరిగిన పోలీసు లాఠీ 9లో

మోర్బీ ఘటనపై గుజరాత్ హైకోర్టు విచారణ

# 10% కోటా సబబే



● అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత ఉన్నదన్న సుప్రీం కోర్టు ● కేంద్రానికి భారీ విజయం ● చివరి పనిదినం రోజున కీలక తీర్పు ప్రకటించిన చీఫ్ జస్టిస్ లలిత్ ● 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ఆమోదించిన కేంద్రం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** అగ్రవర్ణాల్లో వెనుకబడిన వర్గాల ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సోమవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. సిజెఐతో పాటు నలుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత ఉంటుందని తీర్పు ఇచ్చింది. న్యాయమూర్తుల్లో ముగ్గురు ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్ధత ఉంటుందని ప్రకటించగా, ఒక్కరు మాత్రం తీర్పునతో విబేధించారు. దీంతో ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి భారీ విజయం దక్కినట్లయింది. తీర్పు వెలువరించే సమయంలో సిజెఐ యూయూ లలిత్ ఉన్నత విద్యలో ఆర్థికంగా వెనుకబడిన విభాగం (ఇడబ్ల్యూఎస్) రిజర్వేషన్ల రాజ్యాంగ చెల్లుబాటు, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగ సమస్యలకు సంబంధించిన అంశంపై నాలుగు తీర్పులు వెలువడాల్సి ఉందని తెలిపారు. మొదట జస్టిస్ దినేశ్ మహేశ్వరి మాట్లాడుతూ, ఇడబ్ల్యూఎస్ సవరణ సమానత్వ కోడ్‌ను ఉల్లంఘించదు. రాజ్యాంగంలోని ముఖ్యమైన లక్షణాలను ఉల్లంఘించలేదు. 50శాతం ఉల్లంఘన ప్రాథమిక నిర్మాణాన్ని ఉల్లంఘించదని తీర్పు ఇచ్చారు. ఆ వెంటనే జస్టిస్ బేలా ఎం త్రివేది మాట్లాడుతూ, తన తీర్పు జస్టిస్ మహేశ్వరితో ఏకీభవించిందని, జనరల్ కేటగిరీలోని ఇడబ్ల్యూఎస్ కోటా చెల్లుబాటు అయ్యేదని, రాజ్యాంగబద్ధమని చెప్పారు. జస్టిస్ జెబి పార్దివాలా రాజ్యాంగం యొక్క 103వ సవరణ చట్టం 2019 యొక్క చెల్లుబాటును కూడా సమర్థించారు, ఇది సాధారణ వర్గంలో 10 శాతం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను అందిస్తుందన్నారు. అయితే జస్టిస్ రవీంద్రభట్ మాత్రం భిన్నాభిప్రాయంతో తీర్పు వెల్లడించారు. 103వ రాజ్యాంగ సవరణ యొక్క చెల్లుబాటును సమర్థిస్తూ మెజారిటీ తీర్పుతో విభేదించారు. దీంతో మెజార్టీ తీర్పు కేంద్ర నిర్ణయానికి అనుకూలంగా వచ్చినట్లయింది. అగ్రవర్ణాల్లో వెనుకబడిన వర్గాలకు 10శాతం కల్పిస్తూ, 103వ రాజ్యాంగ సవరణ చేపట్టింది కేంద్రం. అయితే చెల్లుబాటును సవాల్ చేస్తూ పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది. గత నెలలో తీర్పును రిజర్వ్‌లో ఉంచింది సుప్రీం ధర్మాసనం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రవేశాలు, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి గత రాజ్యాంగ పరమైన చెల్లుబాటు గురించి 40 దాకా పిటిషన్లు దాఖలు అయ్యాయి. చీఫ్ జస్టిస్ యు.యు.లలిత్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టి అన్ని వాదనలు వింది. ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రిజర్వేషన్లలో కోటా కల్పిస్తూ 2019లో కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ చేసింది. ఈ రిజర్వేషన్ల చెల్లుబాటును సవాలు చేస్తూ అదే యేడాది పలు పిటిషన్లు దాఖలు కగా, అందులో 'జన్‌హిత్ అభియాన్' ప్రముఖంగా ఉంది. ఇడబ్ల్యూఎస్ కోటా అమలుచేస్తే, ఎస్సీ, ఎస్టీలతో పాటు ఇతర వెనుకబడిన వర్గాలకు ప్రస్తు ≫2



సిజెఐ లలిత్

## ఒకరోజు ముందే పదవీ విరమణ

### 9న చంద్రచూడ్ బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, నవంబరు 7:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేశ్ లలిత్‌సోమవారం పదవీవిరమణచేసారు. తన పదవీవిరమణ గడువు మంగళవారం వరకూ ఉన్నప్పటికీ గురునానక్ జయంతిని పురస్కరించుకుని సెలవు దినం కావడంతో ఆయన సోమవారమే పదవీవిరమణచేసారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆయన 74 రోజులపాటు విధుల్లో కొనసాగారు.

జస్టిస్ ఎన్వీరమణ పదవీవిరమణ తర్వాత సిజెఐగా పదవీ బాధ్య తలు చేపట్టిన జస్టిస్ లలిత్‌సుప్రీంకోర్టులో సుదీర్ఘకాలంగా న్యాయమూర్తిగా సేవలందించారు. జస్టిస్ లలిత్ తన వారసుడిగా జస్టిస్ వైవిచంద్రచూడ్‌ను సిఫారసు చేసారు. ఈ క్రమంలో సోమవారం జస్టిస్ లలిత్ పదవీ వరమణచేయడంతో కొత్త జస్టిస్ చంద్రచూడ్ తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు ≫2



## జార్ఖండ్ సిఎంకు 'సుప్రీం'లో ఊరట

**రాంచి, నవంబరు 7:** జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌పై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. డొల్ల కంపెనీల సాయంతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని దాఖలయిన ప్రజాప్రయోజనవ్యాజ్యాలు విచారణకు అనుమతించలేమని స్పష్టంచేసింది. అంతేకాకుండా సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరిన పిటిషన్లను కూడా సుప్రీం అనుమతించలేదు. ఈపిటీషన్లపై సోరెన్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర హైకోర్టు మాత్రం ఆయనపై దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలను విచారణకు స్వీకరించింది. డొల్ల కంపెనీల సాయంతో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని, అలాగే మైనింగ్ లీజును పొందడం కూడా ఆమోదయోగ్యమేనని స్పష్టంచేసింది. చీఫ్‌జస్టిస్ యుయు లలిత్ అధ్యక్షతన ఉన్న బెంచ్ ఇచ్చిన తీర్పుతో సోరెన్‌కు ఊరట లభించింది. ఈ వ్యాజ్యాలు నిర్వహించదగినవి కావని కావని వెల్లడించారు. బెంచ్‌పై జస్టిస్ సుధాంశు ధూలియాకూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసారు. అంతకు ≫2

# వ్యవసాయంలో 'ప్లాంట్ డాక్టర్లు'



వచ్చే మార్చి నుంచి అమలుకు ప్రణాళిక

రైతు భరోసా కేంద్రాలకు అందుబాటులో డ్రోన్‌లు

కల్తీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు

వ్యవసాయం, ధాన్యసేకరణపై సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ,నవంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగంలో ప్లాంట్ డాక్టర్స్ కాన్సెప్ట్‌ను వచ్చే ఏడాది మార్చి నుంచి అమలు కచ్చితంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి(ప్లాంట్) తరచు వెళ్ళాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ పరికరాలను అన్ని ఆర్ బీకెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు. దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. రబీ తరుణం వసున్నందున రైతులకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు వ్యవసాయాధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువులు విత్తనాలు అన్ని రకాలుగా రైతులకు కావాల్సి వన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక డ్రోన్ ఉంచేలా కార్యచరణ సిద్ధం చేయాలన్నారు. సోమవారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాది మార్చి నుంచి ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు చేసేందుకు పూర్వరంగంలో ఏర్పాట్లు వేగవంతంగా జరగాలన్నారు.

భూసార పరీక్షలు కారణంగా ఏఎరువులు వాడాలి?, ఎంతమేర వాడాలన్న దానిపై స్పష్టత వస్తుందన్నారు. దీని వల్ల పెట్టుబడి తగ్గుతుందన్నారు. దిగుబడులు కుడా పెరుగుతాయన్నారు. భూసారాన్ని పరిరక్షించేందుకుఉ అవకాశం ఏర్పడుతుందన్నారు. ఆర్బీకేల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ సర్టిఫికేషన్ కూడా ఇచ్చేలా వ్యవస్థ రావాలన్న సిఎం.జగన్ అన్నారు. రైతులకు కల్తీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్మోహనరెడ్డిఅన్నారు. రెండేళ్ల జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు, దీనికోసం చట్టంలో మార్పులు, అవసరమైతే ఆర్డినెన్స్ తెస్తామన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందించాలన్న ఒక సదుద్దేశమన్నారు. అ విధంగా చేసిన ఆలోచనలుక్రమంగా ఆర్బీకేల ఏర్పాటుకు దారితీశాయి. వీటిని నీరు గార్చేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయి. ఈ వ్యవహారాల్లో ఉద్యోగులు ప్రమేయం ఉంటే. వారిని తొలగించడమే కాదు.. చట్టంముందు నిలబెడతాం. అక్రమాలకు పాల్పడ్డ వ్యాపారులపైన కఠిన చర్యలు ఉంటాయి. రైతులకు ఎక్కడా విత్తనాలు అందలేదనే మాట రాకూడదు.- డిమాండ్ మేరకు రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లలో ఉంచాల్సిన పరికరాలపై హేతుబద్ధత ఉండాలి. రైతులకు అందించాల్సిన పరికరాలు కూడా రైతుల సంఖ్య, సాగుచేస్తున్న భూమి, వేస్తున్న పంటల ఆధారంగా ≫2



దక్షిణ మధ్యరైల్వే జిఎంగా

## అరుణ్‌కుమార్

**హైదరాబాద్, నవంబరు 7,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అరుణ్‌కుమార్ జైన్ బాధ్యతలు స్వీరించారు. ఈయన గతంతో దక్షిణమధ్య రైల్వేలో ఇంచార్జ్ జనరల్ మేనేజర్‌గా, అదరపు జనరల్ మేనేజర్‌గా, ప్రిన్సిపల్ ఛీఫ్ సిగ్నల్ అండ్ టెలికమ్ ఇంజనీర్‌గా, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ మేనేజర్‌గా విధులునిర్వహించారు. దీంతో భారత ప్రభుత్వం క్యాబినేట్ నియామకాల ఉత్తర్వుల మేరకు తాజాగా దక్షిణమధ్య రైల్వే జిఎంగా పదోన్నతి పొందారు. ఈయన గతంలో డిఆర్‌ఎంగా భాధ్యతలు నిర్వహించిన సమయంలో డివిజన్‌లోని వివిధ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులను మెరుగు పరచడంలో కీలకపాత్ర పోషించారు.



## 'టిడ్కో' గృహాల్లో మౌలిక వసతులు

డిసెంబర్ నాటికి పూర్తి బ్యాంకు రుణాల మంజూరు

రిజిస్ట్రేషన్లలో సమస్యలకు పరిష్కారం: మంత్రి సురేష్

**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి:** టిడ్కో గృహాల్లో వసతుల లోపం లేకుండా చూడాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన 40 వేల గృహాల్లో మౌలిక వసతులు పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇటీవల మోకాలు శస్త్రచికిత్స జరగటంతో హైదరాబాద్‌లోని నివాసంలో ఉన్నమంత్రి సురేష్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈసమీక్షలో టిడ్కో ఎండి శ్రీధర్, సిడిఎంఎ ప్రవీణ్‌కుమార్, మెప్మా ఎండి విజయలక్ష్మి, టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు, మునిసిపల్ కమిషన్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ, డిసెంబర్ నెలాఖరునాటికి మౌలిక వసతులు కల్పించటంతోపాటు బా ్యంకు రుణాలు అందజేయటంతో ఉన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 75శాతం బ్యాంకు రుణం అందగానే రిజిస్ట్రేషన్ పూర్తిచేస్తామని, 100శాతం రుణం అందిన తర్వాత లబ్దిదారులకు గృహం అందజేయటం జరుగుతుందని అధికారులు మంత్రికి తెలిపారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియలోజాప్యం లేకుండా చూడాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత విద్యుత్‌కనెక్షన్ ఏర్పాటు చేసుకునేందుకు పలుచోట్ల అధిక ధరలు వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని మంత్రి సురేష్ పేర్కొన్నారు..దీనిపై కొందరు కమిషన్లు మాట్లాడుతూ, కేవలం రూ.259 చెల్లిస్తే 24 గంటల్లో విద్యుత్ కనెక్షన్లు ఇవ్వటం జరుగుతోందని మంత్రికి తెలిపారు. దీనిపై లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు మంత్రిసూచించారు. కొన్ని చోట్ల వీధి లైట్లు ఏర్పాటుపై సందిగ్ధం ఉందని కొందరు సూచించటంతో జగనన్న నగర్‌లో వీధి లైట్లు అర్బన్ లోకల్ బాడీలు చూసుకోవాలని, శానిటేషన్ సిడిఎంఎ చూడాలని మంత్రి అన్నారు. అలసత్వం లేకుండా నిర్దేశించిన గడువుకు మౌలిక వసతులు పూర్తిచేయటంతోపాటు ఇప్పటికే ప్రారంభించిన గృహాల్లో నూరుశాతం లబ్దిదారులు చేరేలా అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సురేష్ సూచించారు.



మాజీమంత్రి నారాయణకు

## 'సుప్రీం'లో ఊరట

### ప్రతీకార రాజకీయాల్లోకి న్యాయస్థానాలను లాగొద్దని వ్యాఖ్య

**విజయవాడ, నవంబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పి,నారాయణకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. నారాయణ ముందస్తు బెయిల్ రద్దుకు సుప్రీం కోర్టు ఏపీ ప్రభుత ్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది, అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డు వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారంటూ నారాయణపై సిఐడి కేసు నమోదు చేసింది. ఈ వ్మవహారంలోఏపీ హైకోర్టు నారాయణకు ముందస్తు బెయిల్ ఇచ్చింది. హైకోర్టు ఉత్తర్వులపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆ శ్రయించింది. రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ నాగరత ్నం ధర్మాసనం విచారణ చేపట్టింది. నిందితుడిగా పేర్కొన్న వ్యక్తి మాజీ మంత్రి అని, రింగ్ రోడ్డు అలైన్‌మెంట్, భూసేకరణలో అనేక మార్పులు చేసారని రాష్ట్రప్రభుత్వంతరపు సీనియర్ న్యాయ వాది ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్లారు. విచారణసంస్థలకు నారాయణ సహకరించడం లేదని, ఆవిషయాన్ని ముందస్తు బెయిల్ మంజూరు చేసే సమయంలోవివరించినా ముందస్తు బెయిల్ మంజూరు చేసే సమయంలో చెప్పినా హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు, ప్రతీకారరాజకీయాల్లోకి న్యాయస్థానాలనులాగొద్దనిధర్మాసనం వ్యాఖ్యానించింది.

# సిఆర్‌డిఏ చట్ట సవరణలు వద్దు


## అమరావతి రైతుల నిరసన

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** సీఆర్డీఏ చట్ట సవరణపై అమరావతి రైతులు అభ్యంతరం వ్యక్తం చేసారు. విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయం సోమవాకం ఎదుట కొద్ది సేపు నిరసన వ్యక్తం చేసారు. ఇతర ప్రాంతాల పేదలకు ప్లాటు కేటాయింపును తప్పుపట్టారు. తమ డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ సీఆర్డీఏ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. గతంలో రైతులకు, ప్రభుత్వానికి జరిగిన ఒప్పందాలు, ఇళ్ళ ప్లాట్లు కేటాయింపుపై జరిపిన అగ్రిమెంట్‌లు, చట్టాలు చేసిన విషయాన్ని వివరిస్తూ వినతి పత్రంలో 22 అంశాలను రైతులు ప్రస్తావించారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం చట్టాలను మారుస్తోందని నిరసన సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజధాని ప్రాంతంలో పేదలకు ప్లాట్లు ఇవ్వాలని చట్టం ఉందని తెలిపారు. సీఆర్ డీఏ చట్టం మార్పును వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం దిగిరాకుంటే న్యాయపోరాటానికైనా సిద్దమన అమరావతి రైతులు స్పష్టం చేసారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన భిన్న వర్గాలకు చెందిన పేదలకు ఇళ్ళ స్థలాలు అమరావతి ప్రాంతంలో కేటాయించాలనే నిర్ణయం మేరకు ఏపీ ప్రభుత్వం సీఆర్డీఏ చట్టంలో సవరణలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. ఇందుకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వ సవరణలపై నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ పరిణామాల నడుమ అమరావతి రైతులు సీఆర్డీఏ చట్ట సవరణలపై తీవ్ర అభ్యంతరాన్ని వ ్యక్తం చేస్తున్నారు. సీఆర్డీఏ కార్యాలయంలో చట్ట సవరణ వ్యతిరేకిస్తూ వినతి పత్రం సమర్పించారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం 2లో

# విచారణ 14కు వాయిదా

### అప్రూవర్‌గా మారిన కీలక నిందితుడు అరోరా



నేడు సంపూర్ణ

# చంద్ర గ్రహణం

## కొన్ని ప్రాంతాల్లో పాక్షికం

### బ్లడ్‌మూన్‌గా పేర్కొంటున్న శాస్త్రవేత్తలు

**హైదరాబాద్, నవంబర్ 7, ప్రభాతవార్త:** శ్రీ మహావిష్ణువుతో పాటు పరమశివుడికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తిక పౌర్ణమి రోజున సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతోంది. కార్తికమాసంలో మంగళవారం నాడు పౌర్ణమి రావడం అరుదుగా వుండగా ఆ రోజున సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడడం మరింత అరుదైన ఘటనగా ఆగమన పండి తులు చెబుతున్నారు. గత నెలలో ఆశ్వయుజ అమావాస్య రోజున అంటే దీపావళి నాడు సూర్యగ్రహణం సంభవించడం తెలిసిందే. దీని తరువాత పక్షం రోజులకే పౌర్ణమి నాడు సంపూర్ణ చంద్ర గ్రహణం సంభించనుండడం మరో అరుదైనదిగా ఆగమన పండితులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఈ గ్రహణాన్ని బ్లడ్ మూన్‌గా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. ఈ ఏడాదిలో ఇది రెండవ చంద్ర గ్రహణం కాగా ఇదే చివరి గ్రహణం కావడం విశేషం. దీని తరువాత 2025 మార్చి 14వ తేదీన సంపూర్ణ చంద్ర గ్రహణం సంభవించనుంది. ఈ గ్రహణం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు మొదలై రాత్రి ఆరున్నర గంటల వరకు వుంటుంది. భారత్‌లో మాత్రం సాయంత్రం ఐదు గంటల 20 నిమిషాలకు మొదలై ఏడు ≫2

వార్త

మానవుని మనస్సు ఒక ఊటబావి. నిత్యనూతనంగా ఉండగల అంతర్శక్తి దానికొక్క దానికే ఉంది.

-జిడ్డు కృష్ణమూర్తి

# భద్రతకు సవాల్!

రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడే దేశాల్లో తరచూ ప్రభుత్వ మార్పిడిని కోరుతూ దాడులు చేయడం, అశాంతిని రేకెత్తించడం ప్రపంచదేశాల్లో తరచూ మనం చూస్తూనే ఉన్నాం. కొన్ని దేశాల్లో ఉగ్రవాద కూటములు బలోపేతం కావడం, సర్కారుపై వారిదే పైచేయి కావడం వంటివికూడా కొన్ని దేశాల్లో కనిపిస్తున్నాయి. ఇక అధికారం కోసం ఎవరికివారే చేసుకునే ప్రయత్నాల్లో కొన్నిసార్లు విపక్ష నేతలపై హత్యాయత్నాలు, ఆత్మాహుతి దాడులు కూడా జరిగిన సందర్భాలు కోకొల్లలుగా ప్రపంచ దేశాల్లో ఉన్నాయి. అంతెందుకు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మళ్లీ రాజకీయ అస్థిరత పెరిగింది. ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం కావాలనికోరుతూ పాకిస్థాన్ పిటిఐ పార్టీ అధినేత మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చేపట్టిన సుదీర్ఘ ర్యాలీలో ఆయన పైనే హత్యాయత్నం జరిగింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించేందుకు ఇమ్రాన్ కంటైనర్‌పైకి ఎక్కిన సందర్భంలోనే నిందితుడు సమీపం నుంచి కాల్పులుజరిపాడు. దీనితో ఇమ్రాన్‌ఖాన్ కుడికాలికి గాయం కాగా మరికొందరు ఆయన సన్నిహితులు, సమకాలీకులకు గాయాలై అక్కడి ఆసుపత్రుల్లోనే చికిత్సలు పొందుతున్నారు. ప్రజల్ని తప్పుదారిపట్టిస్తున్నారని, లాంగ్ మార్చ్ సాకుతో పాక్‌ప్రజలను మరింత రెచ్చగొట్టి పక్కదారి పట్టిస్తున్నారని అందుకే ఆయన్ను చంపాలనుకున్నానని నిందితుడు వెల్లడించాడు. ఒక్క ఇమ్రాన్‌ను మాత్రమే హత్యచేసే లక్ష్యంతో వచ్చానని, వేరెవ్వరిని చంపే ఉద్దేశ్యంలేదని కూడా తెగేసి చెప్పాడు. తన కూటమిలోని భాగస్వాములు విపక్షాలతో కలిసి అవిశ్వాసం ప్రవేశపెట్టడంతో ఖాన్ ఓటమిపాలై పదవీచ్యుతి పొందారు. అయినా కూడా ప్రజల్లో ఇమ్రాన్‌కున్న ఇమేజ్‌కు తగ్గట్లుగానే దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించేందుకు నిర్ణయించి ప్రారంభించారు. ఇక మాజీ ప్రధానిపై హత్యాయత్నం సంఘటనను పరిగణనలోనికి తీసుకుంటే పాక్‌లో ఈ తరహా దాడులు కొత్తేమీకాదు. పాక్ మొట్టమొదటిప్రధాని లియాఖత్ ఆలీఖాన్‌పై జరిగిన దాడినుంచి ఇప్పటివరకూ అడపాదడపా అవే దాడులు జరుగుతున్నాయి. 1951లో లియాఖత్‌ను రావల్పిండిలో జరిగిన ర్యాలీలో కాల్చిచంపేసారు. ఏడుదశాబ్దాలుగా పాక్‌లో ఈ తరహా దాడులు నిత్యకృత్యంగా కొనసాగుతున్నాయి. మాజీ ప్రధాని బేనజీర్‌భుట్టో, ఆమెసోదరుడు మీర్ ముర్తజా భుట్టో, చౌదరి జహూర్ ఇలాహి, మాజీ హోం మంత్రి షుజా ఖాంజదా మైనార్టీ మాజీమంత్రి సాబాజ్‌తో సహా పలువురు రాజకీయ నాయకులు ఈ దాడులకే ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్‌ఫక్తున్‌క్వాఅసెంబ్లీ సభ్యుడు అవామి నేషనల్‌పార్టీనేత బషీర్ అహ్మద్ బిలోర్, అతని కుమారుడు హరూన్ బిలోర్‌తోసహా అనేకమంది హతులయ్యారు. రాజకీయ కక్షలు కొంత కారణంఅయితే, అధికార కాంక్ష పతాకస్థాయికి చేరిన స్థితిలో జరిగిన హత్యలు మరికొన్ని. వీటన్నింటికంటే బేనజీర్‌భుట్టోపై జరిగిన దాడిని చరిత్రలో అత్యంత క్రూరమైన, కిరాతకమైన హత్యగా పాకిస్థాన్ ప్రజలు చెప్పుకుంటారు. కేవలం రాజకీయ నాయకులేకాకుండా దైవదూషణ చట్టంపై మాట్లాడినందుకు కూడా కొందరిని మట్టుబెట్టారు. రావల్పిండి ఎన్నికల ర్యాలీలోనే ఆత్మాహుతి దాడితో అప్పటి ప్రధాని బేనజీర్‌భుట్టో ప్రాణాలు వదిలారు. అలాగే పోలీస్ ఎన్‌కౌంటర్‌లో ఆమెసోదరుడు మరో నలుగురు సహచరులుకూడా మృతిచెందారు. హింస, తీవ్రవాదం ఉన్న చోట ప్రజాస్వామ్యం బలహీనమైపోతుందని దేశంలో ప్రజాహక్కులనేతలు, పౌరహక్కుల సంఘాలు ఘోషిస్తున్నా అధికార కాంక్ష వెంటాడుతుండటంతో నేతల హత్యల పరంపర కొనసాగుతోంది. ఒకరినొకరు దేశద్రోహులుగా అభివర్ణించుకోవడం పొరుగుదేశంలో పరిపాటి అయిపోయింది. ఉగ్రవాదసంస్థలకు నిలయంగా కొన్ని ప్రాంతాలు మారిపోవడం, అల్‌ఖైదా, ఐఎస్ఐ వంటి ఉగ్రవాదుల ఛాయలు కూడా అక్కడి నేతలపై కనిపించడం వంటి వాటితో అంతర్జాతీయంగా అప్రతిష్ట మూటగట్టుకున్న పాకిస్థాన్‌లో మారిన ప్రభుత్వం ఈ అపప్రధను తొలగించుకునేందుకు ఇపుడు ఆపసోపాలు పడుతోంది. ఈ అపప్రధ నుంచి గట్టెక్కడం మాట అటుంచితే దేశంలో రాజకీయ అస్థిరత అంతకంతకూ పెరుగుతున్నదనడానికి ఇమ్రాన్ సుదీర్ఘ రాజకీయ ర్యాలీలేనని చెప్పవచ్చు. ఎన్నికలు నిర్వహించాలని, దొడ్డిదారిన ఏర్పడిన ప్రభుత్వం మనుగడ సాగించలేదని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ పైనే ఇమ్రాన్‌చేస్తున్న ప్రయత్నాలకు ఆయనపై హత్యాయత్నాలు ముందుముందుకూడా జరగవన్న నమ్మకం లేదు. ఏడుదశాబ్దాలుగా రాజకీయ నేతలు, ప్రత్యర్థుల హత్యలు జరిగిన చరిత్ర ఉన్న పాకిస్థాన్‌లో ఈ అమానుష వైఖరి ఇంకెంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. అతివాదం, తీవ్రవాద భావజాలం మెండుగా ఉన్న పొరుగుదేశంలో ఏ ఒక్క అధ్యక్షుడు కూడా పూర్తిస్థాయి పాలన కొనసాగించిన దాఖలాలులేవు. సైనిక ప్రభుత్వాలే ఎక్కువ కాలం కొనసాగాయి. తిరుగుబాట్లతోనే ఎక్కువ కాలం మిలిటరీ పాలన కొనసాగింది. 1954 నుంచి నేటివరకూ కూడా సైనిక తిరుగుబాటు కొనసాగింది. 1977లో జియావుల్ హక్, 1999లో పర్వేజ్‌ముషారఫ్ వంటి వారు సైనికపాలనను కొనసాగించారు. మరికొన్నిసార్లు తిరుగుబాట్లు కూడా విఫలం అయిన దాఖలాలున్నాయి. అయితే ఎన్నికల్లో గెలిచి సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇమ్రాన్ ఇపుడు విపక్షనేతగా తిరిగి తన పోరాటం కొనసాగిస్తున్నారు. ఎదురయ్యే ప్రాణహానిపట్ల అప్రమత్తంగా లేకుంటే పాకిస్థాన్‌లో ఈతరహా దాడులు మరికొన్ని చోటుచేసుకోవడం తద్వారా రాజకీయ అస్థిరత మరింత పెరగడం ఖాయమని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు.

మత బోధలన్నీ ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా ఉండాలే గాని విధ్వంసాత్మకాలు కాకూడదు.



స్వామి వివేకానంద

భోగభాగ్యాలు మంచితనాన్ని తీసుకురావు. కాని మంచితనం మాత్రం అభిమానాన్ని, ఆశీర్వచనాలను తీసుకువస్తుంది.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## శంకుస్థాపనలతో ఒరిగేది శూన్యం?

విశాఖ పర్యటనకు రానున్న ప్రధాని అనేక ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు పత్రికల్లో వార్తలువస్తున్నాయి. అయితే గతంలో ఏడుసంవత్సరాల క్రితం ప్రధానమంత్రి శంకుస్థాపనచేసిన అమరావతి రాజధాని నిర్మాణం ప్రస్తుతంపాలకుల నిర్వాకంతో అర్థాంతరంగా ఆగిపోయింది. కోర్టు ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నా పాలకులు నిర్లక్ష్యంగా, ఉద్దేశపూర్వకంగా అడుగుముందుకు పడకుండా సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అమరావతి శంకుస్థాపన చేసిన ప్రధాని గంగాజలం, పార్లమెంట్ భవనం నుంచి తెచ్చిన మట్టిని భూమి పూజలో సమర్పించిన వైనాన్ని రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదు. రాజధాని లేకుండా రాష్ట్రాన్ని విభజించిన కేంద్రానికి, రాష్ట్రానికి రాజధాని నిర్మించి ఇవ్వాల్సిన నైతిక బాధ్యత ఉంది. రాజధాని విషయంలో కేంద్రవైఖరిపై అనేక అనుమానాలు ఉన్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

## విద్యలో ఫలిస్తున్న ఆంధ్రప్రదేశ్ కృషి

రాష్ట్రాల్లో పాఠశాల విద్యాప్రమాణాల్ని యేటేటా కేంద్రం పెర్ఫార్మన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ ద్వారా మదింపు వేస్తుంది. ఫలితాలు నిర్వహణ తదితర అంశాల్లో 70 సూచీలను ఆధారం చేసుకుని ఇచ్చే ర్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలోఉండడం అభినందనీయం. సూచీల్లో వచ్చే పాయింట్స్ ఆధారంగా లెవెల్ 2 పొందిన ఏడురాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ కూడా నిలవడం గర్వకారణం. 2019కి ముందు లెవల్ 6లో ఉన్న రాష్ట్రం గుజరాత్, కేరళ, మహారాష్ట్రలతో సమానంగా ముందువరుసలోకి రావడం ప్రభుత్వం చేస్తున్న కృషికి తగ్గఫలితం. పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచడానికి, సౌకర్యాలు కల్పించడానికి బోధనలో నాణ్యతను మెరుగుపర్చడానికి ముఖ్యమంత్రి శ్రద్ధచూపెడుతున్నారు. ఫలితంగా ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలి

రాష్ట్రంలో సహకార వ్యవసాయ పరపతి సంఘాల పాలకవర్గాల గడువు ముగిసి ఆరు సంవత్సరాలు గడిచినా ఆయా సంఘాలకు ఎన్నికలు జరపకపోవడం పాలకుల వైఫల్యమే! పార్టీకార్యకర్తలతో నామినేటెడ్ డైరెక్టర్లను నియమించి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడటం సరికాదు. సెంటు భూమి లేకపోయినా నాయకుల అండదండలతో డైరెక్టర్లుగా నియమితులైనవారు పెత్తనం చెలాయిస్తున్నారు. రాష్ట్రంలోని రైతు సంఘాలు, రాజకీయ పక్షాలు ఎన్నికల కోసం న్యాయ, రాజకీయ పోరాటం చేయాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్లు

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించాలనే సదుద్దేశంతో గ్రామీణ, మండల కేంద్రాల్లో బస్టాండ్లను నిర్మించింది. ప్రయాణికులకు ఎండ, వాన నుంచి రక్షణనిచ్చే ప్రయాణ ప్రాంగణాలునిర్వహణలేక నిరుపయోగంగా మారుతున్నాయి. చాలా చోట్ల బస్టాండ్లలోకి బస్సులో రాకపోవడం, కొన్నేళ్లుగా వీటిని వినియోగించకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. బస్టాండ్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయి. రాత్రి సమయాలలో మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. ఆర్టీసీ అధికారులు బస్టాండ్లలోకి బస్సులు వెళ్లేలాచర్యలు తీసుకోవాలి. మండల కేంద్రాల్లోని బస్టాండ్లలో కంట్రోలర్లను నియమించి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి. బస్టాండ్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి. ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## రోడ్లను బాగు చేయాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలోని రహదారులు గుంతలమయం అయ్యాయి. దీంతో ద్విచక్రవాహనదారులుతరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో మధ్యతరగతి ప్రజలు వాహనాలురిపేర్లకు, ఆరోగ్య సమస్యల బాగుకు అధికశాతం డబ్బువెచ్చించాల్సి వస్తోంది. ప్రస్తుతం అధికశాతం రోడ్లపై వాహనాలు నడపలేని స్థితిలో ప్రమాదాలసంఖ్య ఎక్కువ అవుతున్నాయి. అంతేగాకుండా రోడ్ల మీద నీరు నిల్వకారణంగా దోమలు, ఈగలు ఇతర క్రిమికీటకాలు పెరగడంతో అనేకవ్యాధులు విజృంభించడానికి కారణమవుతోంది. కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై కాలువలలో ఉన్న దోమల వల్ల ప్రజలు అల్లాడిపోతున్నారు. దీనివల్ల విషజ్వరాలు ఎక్కువై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం స్పందించి బ్లీచింగ్ తోపాటు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

## నకిలీ బాబాలు

నేడు ఎందరో నకిలీ బాబాలు పుట్టుకొస్తున్నారు. డబ్బు సులువుగా సంపాదించడానికి బాబా అవతారలెత్తుతున్నారు. అమాయక ప్రజల భక్తిని సొమ్ము చేసుకుంటున్నారు. వీళ్ల చెప్పే తీయని మాటలకి, వారి రూపాలకి, హంగులకి ఆకర్షితులైన కొందరు వాళ్ల వలలోపడిపోతూ, ధనాన్ని సమర్పించుకుంటూ వారి పాదసేవకులుగా మారిపోతున్నారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై ఈ మాయగాళ్లబారిన పడకుండా ఉండాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# చెమటోడ్చి గెలిచిన టిఆర్ఎస్

*2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి ఐదు పార్టీల మహాకూటమితో తొంభైఏడు వేల ఓట్లు సాధిస్తే ఇప్పుడు ఒంటరిగా 86వేల ఓట్లు సాధించడం రాజగోపాల్‌రెడ్డి నైతిక విజయం. మునుగోడు ఉపఎన్నికల ప్రజా విజయంకాదు. అది పార్టీలు ప్రలోభాల విజయమే కానీ మునుగోడు ఉపఎన్నిక 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలను ప్రభావితం చేస్తుందనడంలో సందేహంలేదు. రాబోయే ఎన్నికలలో పోటీ ఎవరి మధ్య జరుగుతుంది అనే సంకేతం ఈ ఎన్నిక ఇచ్చినట్లుగానే భావించాలి. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రక్తి కట్టిస్తాయనడంలో సందేహంలేదు. మునుగోడు ఉప ఎన్నికలలో ఏపార్టీ గెలిచినా ప్రజలను ప్రలోభాలకుగురిచేసి అత్యంత ఖరీదైనఎన్నికగా మార్చి వేసి ప్రజాస్వామ్యాన్ని నియోజకవర్గంలో ఖూనీచేశారనే చెప్పాలి.*

డాక్టర్ తిరునాహరి శేషు

ఎట్టకేలకు మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ గెలిచేసింది. ఈ గెలుపు టిఆర్ఎస్ పార్టీకి సునాయాసంగా లభించిన విజయం కాదు. హోరాహోరీగా జరిగిన ఉప పోరులో టిఆర్ఎస్ పార్టీ అంతిమవిజేతగా నిలిచింది. మునుగోడు ఉపఎన్నికలలో టిఆర్ఎస్ గెలిచి ఓడితే బిజెపి ఓడి గెలిచిందనే చెప్పాలి. సాధారణంగా ఉప ఎన్నికలలో అధికార పార్టీకి సానుకూలమైన ఫలితాలు వస్తాయి. అదే వరవడిలో మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ స్వల్పఆధిక్యతతో బిజెపిపై విజయం సాధించింది. త్రిముఖపోటీ జరిగిన ఈ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోవడమే కాదు డిపాజిట్ కూడా కోల్పోయి దారుణమైన ఓటమి చెందిందనే చెప్పాలి. ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించినా ఈ విజయం రాజకీయంగా టిఆర్ఎస్ పార్టీకి పెద్దగా ఉపయోగపడకపోవచ్చు. భారతీయ జనతా పార్టీ ఓడిపోయినా గణనీయమైన ఓట్లుసాధించి 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల నాటికి టిఆర్ఎస్‌కి రాష్ట్రంలో బలమైన ప్రత్యర్థిగా నిలబడబోతుందనే చెప్పాలి. మునుగోడు శాసనసభ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ గెలుపులో వామపక్షాల ఓట్లు కీలకంగా కనిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఐదు పర్యాయాలు గెలుపు సాధించింది అంటే మునుగోడు శాసనసభ స్థానంలో వామపక్షాలు దరిదాపు పది నుండి 15 వేల ఓటుబ్యాంకు కలిగి ఉన్నారనే అభిప్రాయం ఉంది. వామపక్షాల ఓట్ల వల్లనే టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించినట్లుగా ఓటింగ్ సరళి స్పష్టం చేస్తుంది. వామపక్షాలు టిఆర్ఎస్‌కి మద్దతు ఇవ్వడమే కాదు వామపక్ష నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేయడంతో వామపక్షాల మద్దతు టిఆర్ఎస్ గెలవడానికి ఉపపోరులో సానుకూలమైన రాజకీయ వాతావరణం కల్పించిందనే చెప్పాలి. 18వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు పొంది పార్టీ మారి ఉప ఎన్నికకు రాజగోపాల్ రెడ్డి కారణమయ్యారనే ఆరోపణతోపాటు ఉప ఎన్నికకు ముందు మొయినాబాద్ ఫామ్ హౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు ఉదంతం రాజగోపాల్‌రెడ్డి ఓటమికి దారితీసాయనే చెప్పాలి. కాంట్రాక్టుకు సంబంధించిన వ్యవహారాన్ని ప్రచారంలో టిఆర్ఎస్ విస్తృతంగా ఉపయోగించుకొని ఆరోపణలు చేస్తుంటే ఆ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో ప్రజలను ఒప్పించడంలో భారతీయ జనతాపార్టీ చేష్టలుడికి నిలబడిపోయింది అని చెప్పాలి. కాంట్రాక్టు ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాలను టిఆర్ఎస్ ప్రచారం చేసినంతగా లిక్కర్ స్కాంని ప్రజల్లోకి తీసుకుపోవడంలో బిజెపి నాయకులు పూర్తిగా విఫలమవ్వటం వలన ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ లబ్ధిపొందింది అని చెప్పాలి. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఓట్లతో గ్రామీణ ప్రాంతాలలో టిఆర్ఎస్ ఎక్కువఓట్లను సాధించగలుగుతుంది కాబట్టి చౌటుప్పల్ చండూర్ రెండు మున్సిపాలిటీల్లో ఎక్కువ ఓట్లు సాధించడం ద్వారా గెలుపు సాధించాలని భారతీయ జనతాపార్టీ భావించింది. కానీ చౌటుప్పల్ చండూరు మున్సిపాలిటీలలో భారతీయ జనతాపార్టీకి మెజార్టీ రాకపోగా టిర్ఎస్ కంటే తక్కువ ఓట్లు రావడంతో బిజెపి కూటమి అంచుల్లోకి చేరిపోయింది. మొత్తం 15 రౌండ్ల ఓట్ల లెక్కింపులో చౌటుప్పల్‌కు చెందిన రెండు మూడు రౌండ్ల ఓట్ల లెక్కింపులో మాత్రమే బిజెపికి స్వల్ప ఆధిక్యత లభించింది. రెండు మున్సిపాలిటీలలో బిజెపి అంచనాలకు తగినట్లుగా ఓట్లు రాకపోవడానికి




ప్రధాన కారణం ఆ రెండు మున్సిపాలిటీలలో ఓటింగ్ శాతం తగ్గిపోవడమే. గ్రామీణ ప్రాంతాలలో 90శాతానికిపైగా ఓట్లు పోల్ అయితే చండూర్ చౌటుప్పల్ మున్సిపాలిటీలలో కేవలం 70శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. కాబట్టి ఈ రెండు మున్సిపాలిటీలలో బిజెపికి ఆశాజనక ఫలితాలు రాకపోవడం ఓటమికి దారితీసింది. ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపితో పోలిస్తే టిఆర్ఎస్ దూసుకుపోయింది అనే చెప్పాలి. అధికారంలో ఉన్న అనుకూలతతో ప్రచారంలోనూ ఓటర్లను ప్రలోభపెట్టడంలో టిఆర్ఎస్ దూకుడుని ప్రదర్శించడంలో స్వల్పతేడాతో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది అనేచెప్పాలి. ప్రచారానికి 86 మంది ఎమ్మెల్యేలను 15 మందిమంత్రులను మోహరించడం స్వయంగా ముఖ్యమంత్రి రెండుసార్లు నియోజకవర్గంలో బహిరంగ సభలోపాల్గొనటం అంటే ఎన్నికను టిఆర్ఎస్ పార్టీ ఎంత ప్రతిష్టాత్మకంగా భావించిందో అర్థమవుతుంది. ఓటర్లకు డబ్బులు పంచడంలో సంక్షేమ పథకాల లబ్ధిదారులను బెదిరించడంలో అధికార పార్టీ ముందంజలో ఉండటం టిఆర్ఎస్ పార్టీని విజయతీరాలకు చేరవేసిందనే చెప్పాలి. మునుగోడుకు చెందిన బయటి ప్రాంతాలలో హైదరాబాద్‌లో ఉన్న ఓటర్ల ఓట్లు వేయించుకోవడంలో బిజెపి పార్టీ కంటే టిఆర్ఎస్ ముందు ఉండటంతో కొద్దిపాటి ఓట్ల తేడాతో టిఆర్ఎస్ పార్టీ ఉప ఎన్నికలో విజయం సాధించింది. మునుగోడు శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోగా డిపాజిట్‌ని కూడా కోల్పోవడంతో కాంగ్రెస్‌కి రాజకీయంగా తీవ్ర నిరాశకు గురిచేసే అంశమే. ఈ నియోజకవర్గానికి 13 సార్లు ఎన్నికలు జరిగితే ఆరు పర్యాయాలు కాంగ్రెస్ గెలిచింది. కాంగ్రెస్‌కి బలమైన ఓటుబ్యాంకు ఉంది కానీ కాంగ్రెస్ మునుగోడు ఉప ఎన్నికలో మూడోస్థానానికి పరిమితం అవటం ఆ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ తనకేడర్ని కాపాడుకోడంలో విఫలమవటమేకాదు రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేసిన తరువాత కాంగ్రెస్ వ్యవహరించిన తీరు మధుహష్కికి రామిరెడ్డి దామోదర్ రెడ్డి లాంటి వాళ్లపై ప్రచారబాధ్యతలు పెట్టడం వారిద్దరూ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వ్యతిరేకులు అనే ముద్ర ఉండటంతో కాంగ్రెస్ వ్యూహాత్మక తప్పిదాలు కాంగ్రెస్ పుట్టముంచాయి. ఫలితంగా కాంగ్రెస్ దారుణమైన ఓటమిపాలైంది. 2014లోపాల్వాయి స్రవంతి స్వతంత్ర అభ్యర్థిగా 27వేలఓట్లు సాధిస్తే ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కేవలం 24వేలఓట్లను మాత్రమే సాధించి దారుణమైన ఓటమిపాలైంది. ఎన్నిక ప్రారంభమైన దగ్గర నుండి టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే పోటీ బిజెపి మూడో స్థానానికే పరిమితం అనే ప్రకటనలు ప్రత్యర్థి పార్టీలు చేసినా భారతీయ జనతాపార్టీ 12వేల ఓట్ల నుండి 86వేల పైచిలుకు ఓట్లు సాధించి ఓడినా గౌరవప్రదమైన స్థానంలో నిలబడింది. రాజగోపాల్‌రెడ్డి కేంద్రంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ చేస్తున్న దాడికి ఎదురొడ్డి రాజగోపాల్ రెడ్డి నిలబడటం నైతిక విజయం అని అభిప్రాయంవ్యక్తం అవుతుంది. ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ గతంలోకంటే 23వేల ఓట్లు అదనంగా సాధించడానికి వామపక్షాల ఓట్లేకారణం అంటే ఈ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అదనంగా సాధించిన ఓట్లు ఎక్కడ అనే ప్రశ్న తలెత్తుతుంది. 2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో రాజగోపాల్ రెడ్డి ఐదు పార్టీల మహాకూటమితో తొంభైఏడు వేల ఓట్లు సాధిస్తే ఇప్పుడు ఒంటరిగా 86వేల ఓట్లు సాధించడం రాజగోపాల్‌రెడ్డి నైతిక విజయం. మునుగోడు ఉపఎన్నికల ప్రజా విజయంకాదు. అది పార్టీలు ప్రలోభాల విజయమే కానీ మునుగోడు ఉపఎన్నిక 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలను ప్రభావితం చేస్తుందనడంలోసందేహం లేదు. రాబోయే ఎన్నికలలో పోటీ ఎవరి మధ్య జరుగుతుంది అనే సంకేతం ఈ ఎన్నిక ఇచ్చినట్లుగానే భావించాలి. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రక్తి కట్టిస్తాయనడంలో సందేహంలేదు. మునుగోడు ఉప ఎన్నికలలో ఏపార్టీ గెలిచినా ప్రజలను ప్రలోభాలకుగురిచేసి అత్యంత ఖరీదైనఎన్నికగా మార్చి వేసి ప్రజాస్వామ్యాన్ని నియోజకవర్గంలో ఖూనీచేశారనే చెప్పాలి. ●

# అనాథ పిల్లల చదువులకు వెలుగులెక్కడ!

అంకం నరేష్

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాల నిరుపేద, అనాథ బాలికలకు గుణాత్మక విద్యను అందించాలని ఉద్దేశ్యంతో ప్రారంభమైన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. తమ పిల్లలు బాగా చదువుకునే అవకాశం వచ్చిందని కొండంత ఆశతో ఎంతోమంది నిరుపేదలు ఈ విద్యాలయాల్లో చేర్పిస్తే వారి ఆకాంక్షలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీళ్లు చల్లుతున్నాయి. అటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాక ఇటు విద్యార్థుల మౌలిక వసతులు నెరవేరక ప్రభుత్వాలు ఏటా చెప్పే మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 474 కస్తూర్బా పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఇందులో 12వేల మంది మహిళా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ యేడాది తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మరో 20కేజీబివీలను మంజూరు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 208కేజీబివిలలో ఇంటర్‌వరకు విద్యను అందిస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం మరో 37 కస్తూర్బా పాఠశాలల్లో ఇంటర్ స్థాయి వరకు విస్తరించారు. అన్నివర్గాలకు చెందిన నిరుపేదల బాలికలకు విద్యను అందిస్తున్న కస్తూర్బా ఉపాధ్యాయులు 2004 నుండి గత 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. ప్రతి యేడాది ఏప్రిల్ రాగానే తీసివేయడం మరల వారం రోజుల లోగా రెన్యువల్ చేయడం ఆనవాయితీగా వస్తుంది. చాలీచాలని జీతంతో ఇంటర్ వరకు పాఠాలు చెప్తారు. రోజుకొక మహిళ ఉపాధ్యాయురాలు రాత్రిపూట వార్డెన్ డ్యూటీ చేయాల్సిందే. శుభకార్యం వచ్చినా, పండుగ వచ్చినా విధుల్లో ఉండాల్సిందే. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులకు పే స్కేల్ ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేకుండా పోయింది. సమాన పనికి సమానవేతనం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పినప్పటికీ ఈ ఉపాధ్యాయుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. సాధారణ ప్రత్యేక సెలవుల విషయంలో కూడా ఈ మహిళా ఉపాధ్యాయుల పట్ల వివక్ష ఎదురవుతున్నది. ప్రభుత్వ స్థానిక సంస్థల ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు ఇవ్వడం లేదు. ప్రత్యేక ఆకస్మిక సెలవులు కేవలం 15మాత్రమే ఇస్తున్నారు. ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు, మెడికల్ రియింబర్స్‌మెంట్ వంటి సదుపాయం లేకపోవడంవల్ల పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు ఆస్పత్రుల పాలై అప్పుల పాలవుతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో వెనుకబడిన వర్గాల బాలికల నమోదు శాతం తక్కువగా ఉందన్న ఉద్దేశంతో బాలికల విద్యను ప్రోత్సహించడానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఏర్పాటు చేశారు. లక్ష్యం బాగానే ఉన్నా నిర్వహణ మాత్రం అస్తవ్యస్తంగా తయారైంది. విద్యాలయాలు కష్టాలకు నిలయాలుగా మారాయి. అరకొర వసతుల మధ్య విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుతున్నారు. ముఖ్యంగా గదుల కొరత తీవ్రంగా ఉంది. సరైన సంఖ్యలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాలల భవనాలకు కిటికీలు, అద్దాలు అమర్చకపోవడంతో భయం గుప్పిట్లో విద్యను అభ్యసిస్తున్నారు. అంతేకాకుండా రాత్రివేళల్లో పాములు స్వైర్య విహారం చేస్తున్నాయి. దుప్పట్లు ఏకరూప దుస్తులు సకాలంలో అందడం లేదు. పురుగుల అన్నం తింటూ, మురికినీళ్లు తాగుతూ ఇటీవల అస్వస్థతకు గురైన సంఘటనలు రాష్ట్రంలో జరిగాయి. రాష్ట్రంలో అన్ని కస్తూర్బా పాఠశాలలో 2015 సంవత్సరంలో చలికాలంలో వేడి నీటిని అందించేందుకు సౌర వేడి నీటిప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత చాలా ఏళ్లుగా అవి పనిచేయడం లేదు. వాటి మరమ్మతుల విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ●

# బాలకార్మిక వ్యవస్థకు తెరపడేదెప్పుడు?

ఐ.పి.రావు

భారతదేశంలో బంధిత శ్రమ చట్టరీత్యానేరం. అనేక చట్టాలు బాండెడ్ లేబర్‌ను నిషేధిస్తున్నాయి. అయినప్పటికీ దేశవ్యాప్తంగా అనేక పరిశ్రమల్లో బాండెడ్ లేబర్, బాలకార్మిక వ్యవస్థ కొనసాగుతోంది. ముఖ్యంగా ఇటుకల తయారీ పరిశ్రమ, గాజుల తయారీ పరిశ్రమ, వ్యవసాయరంగంలో ఎక్కువగా ఉంటుంది. 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం, దేశ రాజధాని ఢిల్లీ ఉన్న ప్రాంతం అనగా ఉత్తరప్రదేశ్‌లో ఉన్న వివిధ ఇటుకలు తయారీ, గాజుల పరిశ్రమల్లో బాండెడ్ లేబర్, బాలకార్మికులు అధికంగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 18 లక్షల మంది వీరిలో 1.4 శాతం మంది భారతదేశ ప్రజలు ముఖ్యంగా ఇటుకల తయారీ, తివాచీలు తయారీ, గాజుల పరిశ్రమల్లో బానిసలుగా పనిచేస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక రోడ్డుపక్కన పలు పరిశ్రమల్లో, దుకాణాల్లో కొన్ని లక్షలమంది బాండెడ్ లేబర్ బాలకార్మికులుగా పనిచేస్తూ, అతి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నట్లు పౌరహక్కుల నేతలు చెబుతున్నారు. ఈ విషయాలు అన్ని పైకి నామమాత్రంగా కనపడేవి. కానీ వాస్తవంగా లోతుగా అధ్యయనం చేస్తే దేశవ్యాప్తంగా కోట్లసంఖ్యలో ప్రజలు కనపడతారు అని తెలిపారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక ప్రకారం 14 లక్షల మంది పిల్లలు బానిసలుగా జీవిస్తున్నట్లు తెలిపింది. కానీ వాస్తవంగా 30లక్షల పైమాటే అని 'నేషనల్ కన్వీనర్ ఆఫ్ పీపుల్స్ విజిలెన్స్ కమిటీ ఆన్ హ్యూమన్ రైట్స్ (పి.వి.సి.హెచ్.ఆర్) తెలిపింది. 'సేవ్ ది చిల్డ్రన్' ప్రతినిధి మాట్లాడుతూ సుమారు 2.1 చిన్నారులు ఉత్తరప్రదేశ్‌లో బడిమానేసి, బాలకార్మికులుగా పనిచేస్తున్నారు అని తెలిపారు. బాండెడ్ లేబర్ నిషేధిత చట్టం 1976, ఐ.పి.సి.లోని పలు సెక్షన్ల కింద రేప్, అక్రమ రవాణా, అఘాయిత్యాలు, కిడ్నాప్, బానిసత్వం, ప్రజలను బానిసలుగా అమ్మటం, కొనటం వంటివి చట్టవిరుద్ధం. అయినా ఈ వ్యవహారాలు అనేకపరిశ్రమల్లో అనేకచోట్ల ప్రతినిత్యం దేశంలో జరుగుతున్న సామాజిక దౌర్భాగ్యం. దీనికి ప్రధాన కారణం పేదరికం, నిరక్షరాస్యత, అణగారిన కులాలు, జాతులు, మతాల వారే ఈ రొంపిలోకి దిగబడి, తమతమ జీవితాలను దుర్భరం చేసుకోనుట తరచూ జరుగుతున్న పరిణామాలు. తరచూ మధ్యవర్తుల మాయమాటల్లో పడి తమ భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారు. ముందుగా ఏజెంట్లు అడ్వాన్స్‌గా డబ్బులు ఇవ్వడం, ఉచిత నివాసం, ఉద్యోగం వంటి ఆశలుచూపి ఈ పేదవారిని ఆకర్షించి, ఇటుకలు పరిశ్రమలు యజమానులకు, కార్పెట్ తయారీ, గాజుల పరిశ్రమల యజమానులకు బాండెడ్ లేబర్‌గా అప్పచెప్పుతున్నారు. దీంతో వీరి జీవితాల్లో చీకటి కమ్ముకుని కనీస అవసరాలు లేకుండా, చివరికి మహిళలు శీలం సైతం కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలు. బడిముఖం చూడని చిన్నారులు బాలకార్మికులుగా, లక్షల సంఖ్యలో ఉండుట అత్యంత దయనీయ పరిస్థితి. జువైనల్ జస్టిస్ యాక్ట్ 1986 ప్రకారం, చిన్నపిల్లలు చేత పనిచేయిస్తే మూడు సంవత్సరాల జైలుశిక్ష, జరిమానా విధిస్తారు అని తెలిపినా, బేఖాతరు చేస్తూ బాలకార్మికుల చేత పనిచేయిస్తూ ఇటుక, కార్పెట్, గాజుల తయారీ పరిశ్రమ యజమానులు కోట్లు గడిస్తున్నారు.



మనదేశం 'సంక్షేమ రాజ్యం'అని చెప్పుకుంటున్నా, పలు విషయాల్లో సంక్షోభం ఎదుర్కొంటున్నసంగతి మరువరాదు. ఒక్కమాటలో చెప్పాలంటే సంక్షేమ రాజ్య విఫలానికి ఈ బాండెడ్ లేబర్ ప్రత్యక్ష నిదర్శనం అని చెప్పవచ్చు. వీరికి కనీస అవసరాలు తిండి/బట్ట/గూడు లేకుండా ఉండుట గమనార్హం. దీనికి ప్రధాన కారణం వీరు పనిచేసే ప్రదేశాలు ఇటుక బట్టీలు, గాజుల పరిశ్రమలు ఊరుకి దూరంగా, జనసంచారం తక్కువగా ఉన్న చోట ఉండుట. క్లోజ్డ్ గృహాల్లో, నలుగురికి కనపడకుండా ఉండే ప్రాంతాల్లో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేస్తారు. అందుచేతనే యజమానులు చేతుల్లో తరచూమోసాలకు గురవుతున్నట్లు సమాచారం. వీరికి చదువురాకపోవడం, కనీసం డబ్బులు లెక్క చూసుకోవడంరాని పరిస్థితుల్లో వీరు ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో సుమారు 14 లక్షల మంది బానిసలుగా బతుకుతున్నట్లు యు.యస్, సెనేట్ కమిటీ ఆన్ ఫారిన్ రిలేషన్స్ నివేదికలో 2016లోనే పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 27 లక్షల మంది బానిసలుగా బతుకుతున్నట్లుగా కూడా ఈ నివేదిక పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లో వివిధ ఇటుకలు తయారీ, గాజుల, కార్పెట్ తయారీ పరిశ్రమల్లో పనిచేయడానికి ఎక్కువగా బుందేల్‌ఖండ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల నుంచి అత్యంత పేద తరగతి ప్రజలు, వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చి పనిలో చేరుతారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో పని చేయడానికి వస్తారు. వీరు అందరూ యజమాని ఇచ్చిన స్థలం లేదా పొలంలో మట్టితీసి, నీరుతో తడిపి, ముద్ద చేసి, ఇటుకలు తయారు చేస్తారు. తదుపరి కాల్చి యజమాన్యానికి అప్పచెప్పుతారు. వెయ్యి ఇటుకలకు కేవలం 200 రూపాయలు ఇస్తూ వీరి శ్రమను అత్యంత ఘోరంగా దోచుకుంటున్నారు. బయట మార్కెట్లో యజమానులు వెయ్యి ఇటుకలను ఏడువేల రూపాయలకు అమ్మి కోట్ల రూపాయలు గడిస్తున్నారు. కొంతమంది మహిళలు, ఏజెంట్లు మాయమాటల్లో పడి తమ శీలాన్ని పోగొట్టుకుంటున్నారు అని తెలిపారు. ఇక చిన్న పిల్లలు బడికి వెళ్లకుండా తల్లిదండ్రులు చేసే ఇటుకలు తయారీలో సహాయపడుతున్నారు. పెద్దాయ్యాక వీరు ఇలాగే జీవితాలు కొనసాగిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలే ఎక్కువగా ఈ పనుల్లో ఉంటున్నారు అని సెంటర్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ యాక్షన్ సెక్రటరీతెలిపారు. ఇక గాజులతయారీ విధానాన్ని చూస్తే 350గాజులు తయారు చేస్తే కేవలం ఆరు రూపాయలు కూలీగా ఇస్తున్న విషయం విస్మయం కలిగిస్తోంది. రోజుకు 12 నుంచి 14గంటలు పనిచేస్తే, కేవలం 180 రూపాయలు దక్కటం లేదు అని బంధీ శ్రామికులు వాపోతున్నారు. ఇదే విషయాన్ని 'నేషనల్ కన్వీనర్ క్యాంపైన్ ఫర్ ఉమెన్ అండ్ చైల్డ్ రైట్స్ వారు ధృవీకరిస్తున్నారు. ఇటువంటి విషయాలు బయట ప్రపంచానికి, అధికారుల దృష్టికి తెలియకపోవడానికి ప్రధాన కారణం వీరు పనిచేసే ప్రదేశాలు ఊరికి దూరంగా, జనసంచారం తక్కువగా ఉన్నచోట ఉండటం. వీరిలో ఎక్కువ మంది నిరక్షరాస్యులుగా ఉంటారు. మన ప్రాంతంలో కూడా ఇటుక బట్టీలు గాజుల పరిశ్రమలు ఊరికి దూరంగా ఉండటం గమనార్హం. కావున ఇకనైనా కార్మికశాఖ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రభుత్వ శాఖలు ఇటువంటి పరిశ్రమలపై ప్రత్యేకశ్రద్ధ వహించాలి. తరచూ తనిఖీ చేయాలి. అక్కడ పనిచేస్తున్న కార్మికుల మంచి చెడ్డలు, సౌకర్యాలు పరిశీలించాలి. వివిధ అంశాలపై అవగాహన కల్పించాలి. అక్షరాలు నేర్పించాలి. దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులు, సమానత్వం, గౌరవంగా బతికే పరిస్థితి కల్పించాలి. బడిఈడు పిల్లలు బడిలో ఉండేటట్లు విద్య, స్త్రీ సంక్షేమ శాఖ పర్యవేక్షించాలి. బానిస బతుకులకు భరోసా కల్పించాలి. బంధిత శ్రమ నుంచి విముక్తి కలిగించాలి. ●

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

### - రాజ్యసభ సభ్యుడు 'మోపిదేవి'

**రేపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గురుకులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా పంపిణీ చేయటం జరుగుతుందని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. సోమవారం 16వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం చంద్రబాబునాయుడు జనసేన అదినేత పవన్ కల్యాణ్‌తో కలిసి చిన్న విషయాన్ని రాద్దాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సిఎం జగన్ వైద్య విద్య సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, కట్టా మంగసుబ్బారావు, వైస్‌ఛైర్మన్లు టికెవిగుప్త, జి ప్రశాంత్, రెడ్డి శంకర్, పెదపల్లి జాన్‌హనోక్, సుబాని, జడల లక్ష్మీ వాసు తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న అన్నా క్యాంటీన్

**తెనాలి, నవంబరు 7, ప్రభాతవార్త:** పేదవాడి ఆకలిని తీర్చేందుకుచేపట్టిన కార్యక్రమాన్ని రాజకీయం చేయటం తగదని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక గెయిటీ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాని కడుపు నింపేందుకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్‌లను నేటి వైసిపి ప్రభుత్వం నిరంకుశంగా మూసివేయటం దారుణమన్నారు. పట్టణంలో రెండు చోట్ల అన్నాక్యాంటిన్లను దాతల సహకారంతో నడుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జొన్నాదుల మహేష్, మాదల కోటేశ్వరరావు, ఈదర వెంకటపూర్ణచంద్, అక్కిసెట్టి వెంకటేశ్వరరావు, జడ్పీరేణుక, పి రమ్య, కొండా , రమాదేవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో నెహ్రూనికేతన్‌కు విద్యార్థులకు ద్వితీయ స్థానం

**తెనాలి, నవంబరు 7, ప్రభాతవార్త:** శ్రీ సత్యసాయి సేవా సమితి విద్యావిభాగం గతనెలలో మమకారాల పెన్నిధి మాతృమూర్తి నా కృతజ్ఞతలు అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో స్థానికబోస్‌రోడ్‌లోని నెహ్రూ నికేతన్‌కు చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని వై కావ్యశ్రీ రాగిణి జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించింది. జిల్లా స్థాయిలో 4వేల మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఆదివారం గుంటూరులో జరిగిన కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు కోవెలమూడి నారాయణరావు, సమితి నైపుణ్యాభివృద్ధి జిల్లా పర్యవేక్షకుడు బి వెంకట్రావు ధృవపత్రం జ్ఞాపికను అందజేశాయగా సోమవారం పాఠశాలలో జరిగినకార్యక్రమంలో నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వాటిని రాగిణికి అందజేసి అబినందించారు.




# 'టిడ్కో' గృహాలను లబ్దిదారులకు అందించాలి

**తెనాలి, నవంబరు 7, ప్రభాతవార్త:** పట్టణంలోని ఫేజ్ 2 టిడ్కో గృహాలను వెంటనే పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ లబ్దిదారులతో కలిసి బైఠాయించి టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిడ్కో ఇళ్ళు లబ్దిదారులకు తెలియకుండా ఖాతాలల నుంచి నేరుగా ప్రభుత్వం నగదు వసూలు చేయటంపై లబ్దిదారులు ఆవేదన వ్యక్తంచేశారు. లబ్దిదారుల పరిస్థితి గురించి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం పేదలకు రూ.30లక్షల మందికి గృహాలు నిర్మిస్తే నేటి వైసిపి ప్రభుత్వం పేదలకు ఇళ్ళు ఇవ్వకుండా రోడ్డున పడేశారన్నారు. గత టిడిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్ళను 93 శాతం పనులు పూర్తి చేస్తే నేటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క ఇటుక పెట్టలేదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మీ, మున్సిపల్ కౌన్సిలర్, ప్రతిపక్షనేత త్రిమూర్తి, కౌన్సిలర్లు అన్నం పిన్నారావు, వెంకటేశ్వరరావు, దేసు యుగంధర్, టి వెంకటేశ్వరరావు, డి అనిత, నాయకులు హరిప్రసాద్, కనకరాంబాబు, ఏడుకొండలు, ప్రసాద్, జొన్నాదుల మహేష్, ఈదర వెంకటపూర్ణచంద్, టిడ్కో ఇళ్ళ లబ్దిదారులు పాల్గొన్నారు.



# ఆర్డీఓ కార్యాలయం 'స్పందన'కు 10 అర్జీలు

**రేపల్లె, నవంబరు 7, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలు సప్వరమై పరిశీలించేందుకు స్పందనకార్యక్రమం ఏర్పాటు చేశారని ఆర్‌డిఓ కార్యాలయ ఎఓ జాన్‌పీటర్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌డిఓకార్యాలయానికి 10 ఫిర్యాదులు నవోదయ అన్నారు. వీటిని సత్వరమే ఆయా శాఖలకు పంపి పరిష్కారాల చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# 'దైవం పట్ల భక్తిభావం కలిగి ఉండాలి'

**చెరుకుపల్లి, నవంబరు 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కావూరు గ్రామంలో నూతనంగా చేపట్టిన చర్చి నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవం పట్ల భక్తి భావం కలిగిఉండి మానవ ప్రేమత త్పరతతో వ్యవహరించాలని అందుకు క్రీస్తు ఆదేశాలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ రావిమరియమ్మ , పార్టీ నాయకులు చుక్కా కోటయ్య,మండవ తాతాజీ, జి పార్థసారథి, రవి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# నానమ్మపై గొడ్డలితో దాడిచేసి హతమార్చిన మనుమడు

**అమృతలూరు, నవంబరు 7, ప్రభాతవార్త :** మనవడు నానమ్మపై గొడ్డలితో దాడి చేసి చంపిన సంఘటన చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఇంటూరులో ఇంటూరు సీతారావమ్మ(70) తన కుమారుడు శ్రీనివాసరావు, మతిస్థిమితంలేని మనవడు భాస్కర్‌లు ఇకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. శ్రీనివాసరావు పనుల నిమ్తిం ఊరు వెళ్ళాడు. ఆదివారం రాత్రి ఇంటూరు భాస్కర్ నానమ్మపై గొడ్డలితో దాడి చేశాడు. దీంతో సీతారావమ్మ అక్కడికక్కడే మృతిచెందింది. ఇరుగుపొరుగు పోలీస్‌లకు సమాచారం అందించారు. చుండూరు సిఐ కల్యాణ్ రాజ్‌కు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# కమనీయం... శివపార్వతుల కళ్యాణం

**పొన్నూరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ సహస్రలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో సోమవారం శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణవేదికపైకి వేంచేపుచేశారు. అనంతరం కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఉభయదాతలుగా పేర్లు నమోదు చేయించుకొన్న అంబటి వెంకటేశ్వరరావు దంపతులు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌కుమార్ దంపతులు, కీర్తి వైద్యశాల అధినేత మారం శివకుమార్ దంపతులు, ఆకుల చిన వెంకటేశ్వరరావు దంపతులు తదితరులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారికి తలంబ్రాలను, పట్టువస్త్రాలను అందజేశారు. అనంతరం పెద్ద ఎత్తున కర్పూర జ్యోతివెలిగించారు. కళ్యాణోత్సవాన్ని, కర్పూర జ్యోతిని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.



# అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే 'కిలారి' శంకుస్థాపన

**పొన్నూరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధి వేజండ్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతా చర్యలు పాటించినట్లయితే రోగాల భారి నుంచి తప్పుకోవచ్చున్నారు. గ్రామస్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఇంటి ముందకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ చెత్తపన్ను కట్టటడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకొనేందుకు వెసులుబాటు కలుగుతుందన్నారు. 100మంది పారిశుద్ధ్య సిబ్బందికి, 20 ట్రాక్టర్లు, 14మంది పంచాయితీ సెక్రటరీలకు సబంధించి శానిటేషన్‌కు అవసరమైన పరికరాలను అందజేశారు. గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాబూరావు, వైఎస్ ఎంపిపి ఈశ్వరరెడ్డి, జీడిసిఎమ్మెస్ డైరెక్టర్ కుర్రా పాములు, ఎంపిటీసి వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు చందు సాంబశివరావు, సొసైటీ డైరెక్టర్ ముక్తేశ్వరరావు, గోవిందరాజులు, సాహితీకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# తాంగ్ టా క్రీడా పోటీల్లో సెయింట్ థామస్ విద్యార్థుల ప్రతిభ

**పొన్నూరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** విశాఖపట్టణంలో ఆదివారం జరిగిన రెండవ ఏపి రాష్ట్ర తాంగ్ టా ఛాంపియన్ షిప్-2022క్రీడా పోటీల్లో పట్టణంలోని సెయింట్ థామస్ కేరళ ఇంగ్లీషు మీడియం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరచినట్లు పాఠశాల డైరెక్టర్ పిడీ థామస్ తెలిపారు. పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. ఆరు బంగారు పతకాలు, రెండు రజత పతకాలు, రెండు కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. జిల్లా జట్టుకు ప్రతినిథ్యం వహించి రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు రుద్రపాటి అర్జునరావు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్ర సంప్రదాయ రక్షణ విద్యను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు తాంగ్ టా అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తుందన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులు ఎల్ వివేక్‌రాజు, సాయి చరణ్, లియాకత్, అభిషేక్, పద్మారావు, గణేష్, ఠాగూర్, జస్వంత్, అవినాష్, సులేమాన్ దానిష్‌లను ఘనంగా అభినందిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్‌బాబు, రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దు: 'సెబ్' ఎస్ఐ గీతిక

**పొన్నూరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** యువత మత్తు పదార్దాలకు, మాదక ద్రవ్యాలకు అలవాటుపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఎస్సై పాలపర్తి గీతిక కోరారు. పట్టణంలో మత్తు పదార్థాల వాడకంపై యువతకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గీతిక మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడినా, విక్రయించినా చట్ట ప్రకారం నేరమన్నారు. ఎంతో మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడి నూరేళ్ళ జీవితాన్ని నాశనం చేసుకొంటున్నారన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల కదలికలపై ఎప్పటికప్పుడు శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యల పరిష్కారానికే 'స్పందన'

### -శిక్షణా డిప్యూటీ కలెక్టర్ వాణి

**పొన్నూరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మోవిడి వాణి అన్నారు. స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్పందన తీరును అడిగి తెలుసుకొన్నారు.



స్పందన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ఒకేచోట ఉండడం వల్ల ప్రతి అర్జీకి జవాబుదారీతనం ఉంటుందన్నారు. ప్రజలకు స్పందన అనేది ఒక వరమన్నారు. తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ మాట్లాడుతూ స్పందనలో ఇచ్చిన ప్రతి అర్జీని ఆయాశాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అడంగల్ కోసం-2, రేషన్ కార్డు కోసం-1, సర్వే కోసం-1అర్జీ వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, సీడిపిఓ ఎస్.వెంకటరమణ, ఇఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం, గృహనిర్మాణశాఖ డిఇ డిఎన్‌వి కోటేశ్వరరావు, ఎఈ రాజశేఖరరెడ్డి, వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**అమృతలూరు, నవంబరు 7, ప్రభాతవార్త :** స్వర్గీయ ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా 100 సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేం ద్రమైన అమృతలూరు గ్రామంలోని 2 ఎస్‌సి కాలనీలలో బిఎఫ్ఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులు 57 మందికి దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనేని రత్నాకర్ చౌదరి జ్ఞాపకార్థం కుమారుడు ఎన్‌ఆర్‌ఐ మైనేని శ్రీహర్ష సహకారంతో విశ్రాంత ఉపాధ్యాయుడు కొత్తపల్లి భాస్కరరావు, అత్తోట రమేష్, యాజలి సుధీర్ చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూచిపూడి సతీష్‌కుమార్, యాజలి సాల్మన్, మల్లిపెద్ది సరివిజ్జి, ఉపాధ్యాయులు కెఆర్ బాలరాజు, ఎస్ఎంసి ఛైర్మన్ నలకుర్తి శేఖర్, అంగన్‌వాడీ టీచర్ నన్నెపాగ బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కొల్లిపరలో కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**కొల్లిపర,నవంబరు 7 ప్రభాతవార్త:** కార్తీకపౌర్ణమి...కార్తీకమాసం...కృష్ణానదిలో స్నానాలు..ఆలయాలలో ప్రత్యేక పూజలు...వంటివి చేస్తూ మహిళలు శివన్నామస్మరణలో పూర్తిగా లీనమై భక్తిపారవశ్యంలో మునిగితేలారు.ఉదయాన్నే కృష్ణా నదిలో స్నానమాచరించి పసుపుతో వినాయకుడిని చేసి పసుపు. .కుంకుమలతో పూజలు నిర్వహించారు.శివాలయంలో మహిళలు 365 ధీపాలు వెలిగించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీనిలో భాగంగా మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్వేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీకపౌర్ణమి పురస్కరించుకుని శివలింగానికి అభిషేకం..పూజలు ఘనంగా జరిగాయి.పార్వతీ పరమేశ్వరులకు పూజలు చేయటం వలన భక్తులకు కోరిన కోర్కెలు తీరుతాయని వేదపండితులు వివరించారు.కొల్లిపర శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో కార్తీకపౌర్ణమి పురస్కరించుకుని లక్షవత్తులతో దీపారాధన ..11 కిలోల కర్పూర దివ్య మహా అరతిని భక్తులు నిర్వహించారు.ఇదే విధంగా కార్తీకపౌర్ణమి పురస్కరించుకుని మండలంలోని అత్తోట,తూములూరు,మున్నంగి,వల్లభాపురంతో పాటు పలు గ్రామాలలోని శివాలయాలలో ఘనంగా పూజలు నిర్వహించారు.గ్రామం చల్లగా ఉండాలని..ఆయురాగ్యోగాలతో తమ కుటుంబం చల్లగా ఉండాలని భక్తులు స్వామివారిని వేడుకున్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,నవంబరు 7 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన ఉన్నారని,వారి సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని మున్నంగిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 95 శాతం మూడేళ్ళలోనే ముఖ్యమంత్రి అమలు చేసారన్నారు.గడప గడప కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల నుంచి మంచి ఆదరణ కనిపిస్తుందన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ వేమూరు దీనమ్మ,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్దార్ నాంచారయ్య, వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి,అవుతు పోతిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ ఫొటోగ్రాఫర్‌కు మాతృవియోగం



**పొన్నూరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** ఫొటోగ్రాఫర్ తిమ్మిశెట్టి నాగరాజు మాతృమూర్తి ధనలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ధనలక్ష్మి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగరాజును ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. ధూళిపాళ్ళ వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు,పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజి తదితరులున్నారు.

# త్యాగధనుడు ఆచార్య ఎన్జీరంగా: ఎమ్మెల్యే 'కిలారి'

**పొన్నూరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** వ్యవసాయ రంగాభివృద్ధికి తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగధనుడు ఆచార్య ఎన్జీ రంగా అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కొనియాడారు. ఆచార్య ఎన్జీ రంగా 122వ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మి ఎన్జీ రంగా ఆవైపుగా అడుగులు వేశారన్నారు. దేశంలోనే విలువలతో రాజకీయాలు చేసిన ఏకైక నాయకుడు ఆచార్య ఎన్జీ రంగా అని చెప్పారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ ఆచార్య ఎన్జీ రంగా రైతులు, రైతు కూలీల శ్రేయస్సుకు ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ధ్యేయంగా ఆయన పనిచేశారన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ నిడుబ్రోలులో రాజకీయ పాఠశాలను నడిపిన ఘనత ఆచార్య ఎన్జీ రంగాకే దక్కుతుందన్నారు. రంగా నెలకొల్పిన పాఠశాలలో ఎంతోమంది రాజకీయ ఓనమాలు దిద్దుకున్నారన్నారు. దేశానికి ధీరులైన రాజకీయ నేతలను అందించిన ఘనత రంగా రాజకీయ పాఠశాలకు ఉందన్నారు. తొలుత రంగా సామాధి వద్ద పూలమాలలు వుంచి నివాళులర్పించారు. అనంతరం ఐలాండ్ సెంటర్‌లోని ఆచార్య ఎన్జీ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వ్యవసాయ రంగానికి కృషి చేసినవారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రంగా కమిటి ఛైర్మన్ రామినేని కిషోర్‌బాబు, ఆకుల జానకీబాబు, దాసరి నారాయణరావు, అంబటి వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు, ఆకుల వెంకటేశ్వరరావు, ఎంపిటిసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం

**పొన్నూరు, నవంబర్ 7, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయంలో ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం చేశారు. దేవాలయ ప్రాంగణంలో దాత సహాయంతో గోశాల నిర్మాణం చేసేందుకు సమావేశంలో తీర్మానించారు. శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణం చేసేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. గోశాల నిర్వహణకు అంటెడర్ కమ్ స్వీపర్ పోస్టు నియామకానికి తీర్మానించారు. ఈ నెల 14వ తేదీన నిర్వహించే మన గుడి సంబరాలు కార్యక్రమానికి సంబందించిన ఏర్పాట్లపై సమీక్షించారు. సమావేశంలో కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ సుధారాణి, సభ్యులు రుద్రపాటి ఆదిశేషు, పలగాని రమేష్‌బాబు తదితర సభ్యులు పాల్గొన్నారు.



# చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

### : న్యాయమూర్తి మధుబాబు



**మాచర్ల, నవంబరు 7 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మధుబాబు అన్నారు. మండలంలోని తాళ్లపల్లి పీహెచ్‌సీలో సోమవారం జరిగిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎవరైనా హక్కుల ఉల ్లంఘనకు పాల్పడితే న్యాయస్థానాలకు ఆశ్రయించవచ్చన్నారు. గ్రామాల్లో గర్భస్థ శిశువుల బాధ్యత వైద్యులపైనే ఉంటుందన్నారు. ఎవరైనా గర్భస్థ శిశువు మరణానికి కారణమైన చట్ట ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. మానసిక ఆరోగ్యంపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చార్లెస్ వెస్లి, శివలీల తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాకార్యం: డాక్టర్ రామచంద్రారెడ్డి



**మాచర్ల, నవంబరు 7 ప్రభాతవార్త:** దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని రామాలయంలో వాకర్స్ సభ్యుల ఆధ్వర్యాన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రామచంద్రారెడ్డి ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. అన్నదానంను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు భవనాసి కోటేశ్వరరావు, తిరుపతయ్య, మోరా వెంకటరెడ్డి, వెంకళరెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, అంజిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి జనసేవా సమితి అధ్యక్షునిగా వెంకటరెడ్డి

**మాచర్ల, నవంబరు 7 ప్రభాతవార్త:** మాచర్ల రెడ్డి జన సేవా సమితి అధ్యక్షునిగా వెన్నం వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. స్థానిక చక్రధర్ డిగ్రీ కళాశాలలో సోమవారం ఈ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా శీలం మల్లారెడ్డి, కోలా నరసింహారెడ్డి, వెంకటేశ్వరరెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే సలహారునిగా వీరారెడ్డి, ఉపాధ్యక్షులుగా రఘురామిరెడ్డి, నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు చెంచిరెడ్డి, సహాయ కార్యదర్శిగా పానెం నాగేందరరెడ్డి, ట్రెజరర్‌గా గట్ల కోటిరెడ్డి, జాయింట్ ట్రెజరర్‌గా గిరివర్ధనరెడ్డిలు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ కమిటి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గాదె కిరీటిరెడ్డి, రామాంజిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, వెంకటరెడ్డి, మహేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, పద్మావతి, బత్తుల వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి జనసేవా సమితి నూతన కార్యవర్గం

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి



**వెల్దుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసో ్తందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కండ్లకుంట జడ్పీహెచ్‌ఎస్‌లో రూ. 80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. పేదలకు విద్యార్థులకు సైతం కార్పొరేట్ విద్య అందేలా నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వం కోట్లాధి రూపాయల నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట వైసీపీ నేతలు ఉన్నారు.

# నేడు అమ్మవారి దేవాలయం మూసివేత

**దుర్గి, నవంబర్ 7, ప్రభాతవార్త :** శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దేవాలయాన్ని మంగళవారం మూసివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా ఉదయం 8 గంటల నుండి మరుసటిరోజు ఉదయం 6 గంటల వరకు ఆలయాన్ని మూసివేయటం జరుగుతుందని ఈ విషయాన్ని భక్తులు గమనించాలని ఆయన తెలిపారు.

# 'సమాజం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి'

**దుర్గి, నవంబర్ 7, ప్రభాతవార్త :** సమాజం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కారంపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయకుమార్ అన్నారు. సోమవారం ఓబులేశునిపల్లె కోటాసైదయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల రక్షణ ఆడపిల్లల భద్రతపై విద్యార్థులకు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఒకరి స్వేచ్ఛను మరొకరు హరించకూడదన్నారు. ఆడపిల్లల భద్రత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాల బాలికల్లో మనోధైరా ్యన్ని నింపాలంటే వారికి చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. పాఠశాలల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా యూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల రక్షణ ఆడపిల్లల భద్రత కమిటి నేతృత్వంలో జరిగినందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. పాఠశాల పనిదినం అనంతరం ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు మనోధైర్యం కలిగి విద్యార్థులే పాఠశాల భద్రతను చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్.యం చీరాల సుబ్బరామయ్య, పియంసి చైర్మన్ జలగం నరసింహరావు, పాఠశాల ఉపాధా ్యయులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలలో ఫర్నిచర్ వేలం

**విజయపురిసౌత్, నవంబర్ 7 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్, డిగ్రీ కళాశాలల్లోని వివిధ రకాల పాత ఫర్నీచర్‌ను వేలం వేయనున్నట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలను కలెక్టర్, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంఇఓ, మున్సిపల్ ఆఫీస్, అటవీశాఖ, గ్రామ సచివాలయాల కార్యాలయాలలోని నోటీస్ బోర్డులలో ఉంచామన్నారు. ఆసక్తి కలిగినవారు జూనియర్ కళాశాలలో ఈ నెల 12న హాజరు కావాలని, డిగ్రీ కళాశాలలో 11న హాజరు కావాలని తెలియజేశారు. వివరాలకు : 9441730700 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# 'కృష్ణవేణి' లో సివి రామన్ జయంతి

**నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సర్ సి.వి.రామన్ అండ్ క్యూరీ జయంతి వేడుకలను సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ సివి రామన్ ఆధ్వర్యంలో రామన్ ఎఫెక్ట్, రామన్ లెన్స్, రామన్ స్పెక్ట్రమ్ కనుగొన్నారని తెలిపారు. రామన్‌కు భారతదేశ ప్రభుత్వం భారతరత్న అవార్డును అందించిందన్నారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో సైన్స్ విజయాలపై అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు అధ్యాపకులు సుమలత, ప్రభుదాసు, శర్మ, వర్షిణి, బాలకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# పోలీసుశాఖ 'స్పందన'కు 63 అర్జీలు

**నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కారమే తమ కర్తవ్యంగా పోలీస్‌శాఖ ముందుకు వెళ్తుందని ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. జిల్లా ప్రజల నుండి మొత్తం 63 ఫిర్యాదులు అందాయన్నారు. వీటిలో అత్యధికంగా కుటుంబ, ఆస్తి తగాదాలకు సంబంధించినవి ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసులు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఏ సహాయం కావాలన్నా డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో పాటు సత్తెనపల్లి, నరసరావుపేట, గురజాల దిశ డిఎస్పీలు విజయభాస్కరరెడ్డి, సి.హెచ్.విజయభాస్కరరావు, రవిచంద్ర, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ

**నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణ వైఎస్సార్‌సిపి ఎస్.సి.సెల్ ఆధ్వర్యంలో పేదలకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. 10వ వార్డులోని వృద్ధాశ్రమంలో ఈ కార్యక్రమం జరిగింది. మల్లెల మహాలక్ష్మి చిత్రపటానికి తొలుత ఎమ్మెల్యేగ గోపిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అశోక్ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ప్రతి ఏడాది ఈ కార్యక్రమాలను కొనసాగించడం సంతోషమన్నారు. పాస్టర్లతో పాటు వృద్ధులకు నూతన వస్త్రాలు అందించడం ద్వారా మహాలక్ష్మికి ఘనంగా నివాళులర్పించినట్లు అయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి, ఎస్.సి.సెల్ నాయకులు పంగులూరి విజయ్‌కుమార్, మల్లెల అశోక్, బెంజిమెన్, సన్ని తదితరులు పాల్గొన్నారు.



# ఇంధనం పొదుపులో నరసరావుపేట డిపోకు అవార్డు

**నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** ఇంధన పొదుపులో నరసరావుపేట డిపోకు అవార్డు లభించింది. 2020-201 సంవత్సరానికి అత్యధిక ఇంధన పొదుపు చేసిన డిపోలలో స్థానిక డిపో ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం అభినందన సభను స్థానిక గ్యారేజీ ఆవరణలో నిర్వహించారు. డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి అధ్యక్షత వహించారు. నెల్లూరు జోన్ ఈడి, గుంటూరు జిల్లా సిఎంఇ, పల్నాడు జిల్లాకు సంబంధించిన డిపో మేనేజర్లు, ట్రాఫిక్ ఇన్‌ఛార్జిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నరసరావుపేట డిపోను అవార్డు సాధించే స్థాయిలో నిలిపిన కార్మికులకు అధికారులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్యారేజీ ఇన్‌ఛార్జి కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆదంసాహెబ్, డిస్ట్రిక్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ టి.కె.పరందామిరెడ్డి, అప్పటి డిఎం ఎస్.కె.అబ్దుల్ సలాం, ఎం.ఎఫ్.డి.వి.రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొని డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామిని సత్కరించారు.



# వివిధ రంగాల్లో సేవలకు గుర్తింపుగా అవార్డులు

**నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** వివిధ రంగాలలో చేస్తున్న సేవలకు గుర్తింపుగా పలువురికి అవార్డులు లభించాయి. మచిలీపట్నం సీనియర్ సిటిజన్ వాణి, ఎడిటర్ సత్యనారాయణ వార్షిక పురస్కార మహోత్సవం నిర్వహించారు. సేవా కార్యక్రమాల్లో కొనసాగుతున్నవారికి బిరుదులను, ప్రశంసాపత్రాలను అందించారు. సేవా రంగంలో సేవారత్న అవార్డులు, సేవామిత్ర అవార్డులను అందించారు. పూనాటి కృష్ణకుమారి, పిడతల రమాదేవి, ఆర్.కుమారి, కె.శ్యామల, నాగసాయిప్రసాద్‌కు బిరుదులు, ప్రశంసాపత్రాలను నిర్వాహకులు అందించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో సేవలందిస్తున్న తమను గుర్తించి నిర్వాహకులు ఈ కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని సన్మాన గ్రహీతలు తెలిపారు.



# జాతీయస్థాయిలో తృతీయ బహుమతి అందుకున్న 'రెయిన్‌బో' విద్యార్థిని



**నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** నవోదయనగర్‌లో ఉన్న రెయిన్‌బో పాఠశాల విద్యార్థికి జాతీయస్థాయిలో మూడవ బహుమతి లభించింది. మూడవ తరగతి చదువుతున్న అభిలాష్‌నాయుడు ఈ బహుమతిని అందుకున్నారు. స్కూల్ డైరెక్టర్ షేక్.బషీర్‌బాషా సోమవారం వివరాలు తెలిపారు. నేషనల్ ఇన్నోవేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2022 పోటీలు మంగళగిరిలో జరిగాయి. 6వతేదీ ఆదివారం నిర్వహించిన పోటీలలో వివిధ ప్రాంతాల నుండి వందల సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతి సాధించిన విద్యార్థి అభిలాష్‌నాయుడును ప్రముఖ వైద్యులు డాక్టర్ ముంద్రు సుబ్బారావు, హెచ్‌ఎం ఎం.పద్మావతి, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందించారు.

# దాదాసాహెబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్యార్మీ విందు

**నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** ప్రకాష్‌నగర్‌లో ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ షేక్.మీరావలి ఆధ్వర్యంలో గ్యార్మీ విందు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షేక్.షరీఫ్‌లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది దాదాసాహెబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండు వేల మందికి విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 35 సంవత్సరాల నుండి గ్యార్మీ పండుగను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సాంప్రదాయంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏపి సహకార సర్వీస్ అసోసియేషన్ పల్నాడు జిల్లా యూనిట్ ఎన్నికలు



**నరసరావుపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సహకార సర్వీస్ అసోసియేషన్ పల్నాడు జిల్లా యూనిట్‌కు సోమవారం ఎన్నికలు జరిగాయి. జిల్లా అధ్యక్షునిగా జెపిడి టాండన్, కార్యదర్శిగా ఎం.వి.నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహ అధ్యక్షునిగా బి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షునిగా వాసిరెడ్డి శ్రీనివాస్, కోశాధికారిగా వి.వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శులుగా ఎం.పరిమిళాదేవి, సి.పద్మావతిలు ఎంపికయ్యారు. జూనియర్ ఇన్‌స్పెక్టర్ క్యాడర్ సెక్రటరీగా ప్రభుకరణ్, ఎం.రమేష్‌బాబు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారిగా ఎం.మల్లిఖార్జునరావు వ్యవహరించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన వారికి నూతన కార్యవర్గం అభినందనలు తెలిపింది.

# ఘనంగా 'కార్తీక పౌర్ణమి' పూజలు

### ఆలయాల్లో దీపారాధనలు



**వినుకొండ, నవంబర్7, ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పాత మార్కెట్ వద్ద గల పెద్ద శివాలయం, ఆర్టిసి బస్టాండ్ వద్ద మంజునాథ శివాలయంతోపాటు పలు దేవాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి విశిష్ట పూజలు చేశారు. పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆయన సతీమణి గోనుగుంట్ల లీలావతి దంపతలు, వారి కుమారుడు హరీష్‌లు పెద్ద శివాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాలధారణ చేసిన స్వాములకు సద్ది వితరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై నిండుగా ఉండి సత్ఫలితాలను ఇవ్వాలని ప్రార్ధించారు.

**నూజెండ్ల.....**మండలంలోని రవ్వారం గ్రామంలోని శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక అలంకరణలో దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే 'బొల్లా'



**వినుకొండ, నవంబర్7, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని నడిగడ్డ గ్రామ సచివాలయ పరిధిలో రెండవ రోజు గడప-గడపకు మన ప్రభుత ్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి ఇల్లు కూడా కట్టించలేని చేతకాని ప్రభుత్వం



**బొల్లాపల్లి, నవంబర్7, ప్రభాతవార్త:** పేదవానికి ఒక్క ఇల్లు కూడా కట్టించలేని చేతకాని అసమర్ధ వైకాపా ప్రభుత్వం అధిక పన్నులతో సామాన్యుల రక్తాన్ని పీల్చుకుతింటున్నారని ఈ దుష్ట పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని వెంకటరెడ్డిపురం తండా, జయంతిరామాపురం గ్రామాల్లో బాదుడే-బాదుడు కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు అంటే జగన్‌రెడ్డి లెక్కలేదని నిప్పులు చెరిగారు. జే ట్యాక్స్ జగన్‌రెడ్డి రాష్ట్రంలో దోచుకుంటుంటే, బి ట్యాక్స్‌తో ఎమ్మెల్యే బొల్లా నియోజకవర్గంలో దోపిడి చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇటువంటి అసమర్థ పాలన ప్రజలు మునుపెన్నడూ చూడలేదని మండిపడ్డారు. చెత్తమీద కూడా పన్ను వేసిన సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జరపాల గోవిందునాయక్, తెలుగు రైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, తిప్పిశెట్టి కోటేశ్వరరావు, పెసల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బ్యూటీషియన్ స్కిల్స్‌పై ఉచిత శిక్షణా తరగతులు



**నూజెండ్ల, నవంబర్7, ప్రభాతవార్త:** నాబార్డు సహకారంతో నేచురల్ హెల్త్‌కేర్ సొసైటీ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన నూజెండ్ల రైతు భరోసా కేంద్రంలో మండలంలోని 30 మంది మహిళలకు బ్యూటిషియన్ స్కిల్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా జిలానీ హాజరై ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ శిక్షణ ఉద్దేశ్యమని చెప్పారు. శిక్షణ అనంతరం సర్టిపికెట్లు, బ్యాంకురుణ సదుపాయం కల్పించి సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా నాబార్డు తోడ్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భగవాన్‌దాస్, సత్యన్నారాయణ, రిసోర్స్‌పర్సన్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# 'మద్యం, పొగాకు వినియోగంతో అనారోగ్యం'



**నూజెండ్ల, నవంబర్7, ప్రభాతవార్త:** మద్యం, పొగాకు వల్ల అనేక అనారోగ్య దుష్ప్రభావాలు ఏర్పడి దీర్ఘకాలిక వ్యాదుల బారిన పడతారని ప్రతి ఒక్కరు వీటికి దూరంగా ఉండాలని మండలంలోని ఉప్పలపాడు గురుకుల పాఠశాల విద్యార్థినులు సోమవారం ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. మద్యం, పొగాకు మానండంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల పీఈటి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శావల్యాపురం-కారుమంచి మార్గంలో ఆక్రమణల తొలగింపు



**శావల్యాపురం, నవంబర్7, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన శావల్యాపురం నుంచి కారుమంచి వెళ్లే రహదారి మార్గంలో గల ఆక్రమణల తొలంగిపు పనులు అధికారులు సోమవారం చేపట్టారు. గ్రామస్తులు, వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించడంతో త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఆక్రమణల తొలగింపు అనంతరం రూ. 20లక్షల వ్యయంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రారంభించనున్నట్లు మండల వైకాపా నేతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చిట్టేటి రవి, మండల కో ఆప్షన్ సభ్యులు దూదేకుల హుస్సేన్, కొనతం ఎరుకల రెడ్డి, ముట్లూరు సత్యం, పంచాయితీ కార్యదర్శి కె. అశోక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం, రగ్గులు పంపిణీ



**వినుకొండ, నవంబర్7, ప్రభాతవార్త:**

పేదలకు సేవ చేయడం ద్వారా నిజమైన తృప్తి పొందవచ్చని పట్టణానికి చెందిన పుర ప్రముఖులు ఎల్ఐసి కోటేశ్వరరావు అన్నారు. కార్తీక పౌర్ణమి, సోమవారం పురస్కరించుకొని పట్టణంలోని ఎన్ఎస్‌పి కాలనీ వద్ద గల సాయిబాబా దేవాలయం ఆవరణలో పేదలకు, యాచకులకు అన్నదానం నిర్వహించి రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తన తల్లి సన్నెగంటి హనుమాయమ్మ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు సతీమణి లక్ష్మి, కుటుంబసభ్యులు, సీపీఎం పట్టణ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు, నవీన్‌కుమార్, నరసయ్య, మార్గదర్శి సతీష్, ఎన్. వాసు, శివరామయ్య, ప్రకాష్, సాయిబాబా గుడి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి ఎంఇఓగా సత్యనారాయణ



**మంగళగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త :** మంగళగిరి మండల విద్యా శాఖాధికారిగా జి.సత్యనారాయణ సోమవారం బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు.గతంలో ఆయన ప్రకాశం జిల్లా దర్శిలో జెడ్పిహైస్కూల్ ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహించారు.ప్రస్తుతం మంగళగిరి ఎంఈఓగా తొలి పోస్టింగ్ లభించడం విశేషం.ఏంఈవోగా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణకు పలువురు కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈవో మీడియాతో మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో తనిఖీ నిర్వహించి గుర్తింపులేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

# నయనానందకరం శ్రీ వేంకటేశ్వరుని ఉత్సవం



**పొన్నూరు, నవంబర్ 7,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం సమీపంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. గులాబీపూలతో శ్రీ సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహించారు. కళ్యాణం అనంతరం గరుడుత్సోవాన్ని నిర్వహించారు. ఉయభదాతలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలను అందజేశారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. దేవాలయం కమిటి ఛైర్మన్ కోట రవి శంకర్, కార్యదర్శి కొల్లిపర రమేష్‌బాబు, కోశాధికారి అవ్వారు ఆంజనేయులు, సభ్యులు అన్నవరపు నాగ వెంకటకృష్ణారావు, భాస్కరుని ధనుంజయ, ఆలపాటి నాగరాజు, యామా రామమోహనరావు తదితరులు ఏర్పాట్లు చేశారు.

# అచ్చంపేటలో ఘనంగా టైలర్స్‌డే

**అచ్చంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** టైలర్స్ డే సందర్భంగా స్థానిక టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం టైలర్స్ అంతా సమావేశమయ్యారు. టైలర్స్ డే కేక్‌ను కట్ చేశారు. ముందుగా ఇటీవల మరణించిన టైలర్స్‌కు సంతాపం తెలిపారు. టైలర్స్ అసోసియేషన్ నాయకులు తిరువాయిపాటి ఆంజనేయులు, షేక్.తియ్యుబ్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో ప్రజలందరూ రెడీమేడ్ వ్యవస్థను అనుసరిస్తున్నారని, సెంటర్‌లో షాపు అద్దెకు తీసుకోవాలన్నా అధిక భారం అవుతుందని, జీవనం సాగడం కష్టంగా ఉందని, ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలన్నారు. టైలర్స్ కోసం టైలర్స్ కాంప్లెక్స్ నిర్మించాలని, ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు యూనిఫామ్ కుట్టడానికి స్థానిక టైలర్లకు ఇవ్వాలని కోరారు. టైలర్స్‌కు రాయితీపై రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం, ఏడుకొండలు, శ్రీను, దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సిబ్బంది తీరుపై ఖాతాదారుల ఆగ్రహం

**రాజుపాలెం, నవంబర్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంక్ సిబ్బంది తీరుపై ఖాతాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని, సరైన సమాధానం కూడా చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంక్‌లలో లక్షల రూపాయలు డిపాజిట్ చేసి కూడా అవసరాలకు బ్యాంక్‌కు వెళ్ళి సిబ్బందిని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారన్నారు.



లావాదేవీల కోసం ఉదయం 10.30 గంటలకే బ్యాంకు వచ్చినా మధ్యాహ్నం 12 గంటలు అయినా కూడా పని కావటం లేదన్నారు. సాయంత్రం 4 గంటల అయిందంటే చాలు.లోపలున్న ఖాతాదారులందరూ బయటకు వెళ్ళిపోవాలని సిబ్బంది ఒత్తిడి చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ విషయమై బ్యాంక్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ సిబ్బందిలో ఎటువంటి మార్పు రావడం లేదని, ఉన్నతాధికారులు స్పందించి ఖాతాదారుల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కొమ్మాలపాటి శ్రీధర్ బ్యానర్ తొలగింపుపై ఫిర్యాదు

**పెదకూరపాడు, నవంబర్ 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన బ్యానర్‌లను వైకాపా నాయకులు ఫోటోలను తొలగించి కట్ చేశారని ఆరోపిస్తూ మండిపడ్డారు. ఈ విషయమై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని తెదేపా నేతలు ఆర్తిమళ్ల రమేష్ తదితరులు విలేకర్ల సమావేశంలో తెలిపారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు అల్లరి మూకలు తయారై బ్యానర్లు కట్ చేసి దుశ్చర్యలకు పాల్పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ క్రోసూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ బెల్లంకొండ రాంగోపాలరావు, 14వ డిసి సంఘం అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, మండల తెలుగుయువత మక్కెన సాగర్, పాటిబండ్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదికి పితృవియోగం

**అచ్చంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని తాళ్ళచెరువు గ్రామానికి చెందిన నీలగిరి కోటయ్య (న్యాయవాది) తండ్రి నీలగిరి అయిస్తేనియా (80) సోమవారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న డిబిఆర్‌సి మండల కన్వీనర్ సందెపోగు అశోక్, బిసి నాయకులు తిరువాయిపాటి ఆంజనేయులు, మన్నేపల్లి లూర్ధు వద్దవల్లి భాస్కర్, వరికుంట రాజు, మంచాల



బొబ్బిలిలు అయిస్తేనియా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కాదేదీ 'బాదుడే బాదుడు'కు అనర్హం

## : మాజీమంత్రి 'ప్రత్తిపాటి' ఎద్దేవా

**నాదెండ్ల,నవంబర్7,ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామంలో ఆదివారం రాత్రి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హజరయ్యారు. ఆయనకు యువకులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు మహిళలు ఘనస్వాగతం పలికారు. మహిళలు ప్రత్తిపాటికి హారతులిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ వైసిపి పాలనలోపన్నుల భారం పెరిగిందని, ఇంటిపన్ను, చెత్తపన్ను, కరెంట్‌చార్జిలు, ఆర్టీసి చార్జిలు విపరీతంగా పెంచారన్నారు. సియం వైఖరి చూస్తుంటే గాలి పీల్చి వదిలినా పన్ను వేసేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అంటే సంక్షేమం కాదని కుడిచేత్తో రూ10 ఇచ్చి ఎడమచేత్తో రూ100 కొట్టేస్తున్నాడని విమర్శించారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రకటనలకే పరిమితం అయిందన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రులకు డబ్బు చెల్లించలేని దిక్కుమాలిన స్థితిలో ప్రభుత్వం ఉందని, ప్రభుత్వ ఆసుపత్రులు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. మంత్రి విడదల రజిని పనితీరు ప్రకటనలకే పరిమితంగా ఉందని, ఎక్కడా చేతలలో కనపడటంలేదని అన్నారు. నాసిరకం మద్యంతో కొన్ని వందల కుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. గత సంవత్సరంలో పంటలు నష్టపోయినరైతులకు ఇంతవరకూ నష్ట పరిహారం చెల్లించలేదని అన్నారు. రైతు భరోసా కేంద్రాలని నిర్వీర్యం చేశారన్నారు. రోడ్లపై గుంతలు పూడ్చలేని జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానులు కట్టిస్తాననటం ఎంతవరకు నిజమని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఎప్పుడు గద్దె దింపుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పడకేసిందని పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వలేని పరిస్థితులలో ఈ రాష్ట్రం ఉందన్నారు. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడటానికి సిద్ధంగా ఉన్నారని, ఎన్ని కేసులు పెట్టినా టిడిపిని ఏమీ చేయలేరని అన్నారు. టిడిపి నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిన ఏ ఒక్కరిని వదిలిపెట్టే పరిస్థితి లేదని, ఇంతకుముందులాగ ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. పూర్తి మద్యపాన నిషేదం అని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే మద్యం ధరలు విపరీతంగా పెంచారని, పెరిగినధరలలో సగం ట్యాక్స్ జగన్‌మోహన్‌రెడ్డికి, సగం ట్యాక్స్ ఇక్కడి మంత్రికి వెళుతుందన్నారు. ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో మూడు ఇళ్లు కూడా నిర్మించలేకపోయారని, ఈ ఊరికి వచ్చే రహదారిపై బ్రిడ్జిని మనమే నిర్మించామని, రోడ్డు, నిరుపేదలకు టాయిలెట్స్, పక్కా ఇల్లుకట్టించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. కనపర్రు గ్రామంలో అభివృద్ధి చేయకపోగా వైసిపి నాయకులు టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని రేపు టిడిపి అధికారంలోకి వచ్చాక మీ పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించుకోండి అని వైసిపి నాయకులను హెచ్చరించారు. వెన్నుపోటు పై పేటెంట్ హక్కు మీదికాదా అని మంత్రి విడదల రజినీని ఉద్దేశించి అన్నారు. ఆనాడు మహానాడులో చంద్రబాబు గారి సమక్షంలో ఇప్పటి మంత్రి విడదల రజిని మాట్లాడి ఉండకపోతే నేడు ఆమె ఎక్కడ ఉండేదో గమనించాలి అన్నారు. నా వైపు చూడండి రెండే రెండు నిమిషాలు నేను మాట్లాడేది వినండి అంటూ ఆరోజు చంద్రబాబునాయుడు గారితో మాట్లాడి ఈ రోజు మోసం చేస్తున్నాడు అంటూ తన స్థాయిని మరచి మాట్లాడుతుందని, చంద్రబాబు గారిని నమ్మించి మోసంచేసి మళ్లీ వైసిపీలోకి వెళ్లి ఇప్పుడు మంత్రి అయిన సంగతి గుర్తు పెట్టుకోవాలని అన్నారు. రేపు అవసరం అయితే జగన్‌మోహన్‌రెడ్డిని కూడా మోసం చేస్తుందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో దళితులకు అన్యాయం జరిగిందన్నారు. దళితులకు ఉచితంగా ఇస్తామన్న విద్యుత్ కూడా రకకరాల నిభంధనలతో దళితులకు ఉచిత విద్యుత్ పథకానికి తూట్లు పోడుస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్యనాయకులు, పార్టీ నాయకులు,వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కనపర్రు గ్రామ నాయకులు, గ్రామ మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

# పోటాపోటీగా 'వికాస' ఎన్నికల ప్రచారం

**ఆచార్య నాగర్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 7, ప్రభాతవార్త :**

యూనివర్సిటీ బోధనేతర ఉద్యోగ సంక్షేమ సంఘం వికాస ఎన్నికలకు నామినేషన్లు ఘట్టం ముగిసింది.నామినేషన్ల అనంతరం బరిలో నిలిచిన వారిలో గులాబి ప్యానెల్ నుంచి అధ్యక్షుడిగా టి.అనిల్‌కుమార్ ఉపాధ్యక్షునిగా ఎన్.ప్రసాద్,జనరల్ సెక్రటరీ గా కావూరి శ్రీనివాసరావు,కోశాధికారిగా ఆనంద్‌కుమార్,సంయుక్త కార్యదర్శులుగా నర్సా రెడ్డి,ప్రకాష్‌రావులతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎం.వెంకటరమణ,వనమా రవిబాబు,భాస్కర్‌రెడ్డి,టాంకసాల వెంకటేశ్వరరావు,ఎ.గోపాలకృష్ణ,శ్రీను ఆర్.చిట్టిబాబు,బషీర్ అహ్మద్, కోటేశ్వరరావు బరిలో నిలిచారు.అలాగే ఫ్రెండ్స్ ప్యానెల్ తరుపున అధ్యక్షునిగా యోబు,ఉపాధ్యక్షునిగా ఎన్ శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శిగా వెంకటప్పారెడ్డి,కోశాధికారిగా టి.ప్రదీఫ్ ,సంయుక్త కార్యదర్శులుగా శివరామ్,జగదీశ్వరరావు,కార్యవర్గ సభ్యులు మేకా ప్రకాష్,కోదండపాణి,విద్యాసాగర్,మురళీకృష్ణ,వెంకటేశ్వర్లు,జయప్రద శ్రీనివాసరావు,సాంబశివ రావు,తాండవ కృష్ణలు కార్యవర్గ సభ్యులుగా పోటీలో ఉన్నారు.అయితే సోమవారం 2పానెల్ అభ్యర్ధులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.వర్సిటీలో విభాగాలన్ని తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఉద్యోగులను కలసి ఉద్యోగ సంక్షేమానికి మేము సిద్దంగా ఉన్నామని మాకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు.అలాగే నంబూరు,కాజా,పెదకాకాని,మంగళగిరి.కంతేరు గుంటూరు గ్రామాల్లో తిరిగి ఆయా ఉద్యోగులను కలసి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.ముఖ్యంగా పోటీలో నిలిచిన వారిలో గులాబీ ప్యానెల్ నుంచి టి.అనిల్‌కుమార్,కావూరి శ్రీనివాసరావు,ఫ్రెండ్స్ ప్యానెల్ నుంచి ఎన్.యోబు,వెంకట అప్పారెడ్డిల మధ్య ప్రధాన పోటీ నెలకొందని వర్సిటీలో ప్రచారం సాగుతుంది.ప్రచారంలో మాత్రం గులాబీ ప్యానెల్ కొంత దూకుడుగా ఉన్నట్లు తెలుస్తుంది. బుద్ధిజం,పరీక్షాభవన్,ఫార్మసీ,ఇంజనీరింగ్ కళాశాల, పరిపాలన భవనం,లేడిస్ హాస్టల్‌లలో ప్రచారం నిర్వహించారు.కనిపించిన ప్రతి ఉద్యోగిని కలసి వారి సంక్షేమం అడిగి ఓట్లను కోరుతున్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో స్వర్ణం

**గుంటూరు విద్య, నవంబర్ 7, ప్రభాతవార్త :** మంగళగిరిలో ఈనెల 6న జపాన్ శీతో రైయ్ కరాటే స్కూల్ నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో గుంటూరులోని స్టెమ్ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న ఆర్ నరసింహ 11సంవత్సరాల కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించి మొదటి స్థానంలో నిలబడి అందర్ని అబ్బురపరిచాడు.ఈ బహుమతి సాధించిన రైనేష్ నరసింహ కి స్టెమ్ పాఠశాల ప్రిన్సిపాల్,రెవ.ఫాదర్ భరత్‌రెడ్డి



ప్రశంసా పత్రం అందజేసి, తన ప్రతిభన కొనియాడారు.కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దిలీప్,ఉపాధ్యాయులు,విద్యార్థి తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు కో-కరిక్యూలర్ యాక్టివిటిస్‌లలో భాగస్వాములను చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతో విద్యార్థులు మరింత సామర్థ్యాలను పెంపుదల చేసుకుంటారని పేర్కొన్నారు.

# రూ.3 లక్షలు విలువైన చోరీసొత్తు స్వాధీనం

**పెదనందిపాడు, నవంబర్ 7, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పాలపర్రు గ్రామం సెప్టెంబర్ 5వ తేదిన పాలపర్రు గ్రామంలో రత్నకుమారి భర్త శ్రీనివాసరావు ఇంటిలో దొంగతనానికి సంబంధించి ఫైర్ ద కిరణ్ బాబు పెదనందిపాడు,పూలేటికుర్తి ఉమామహేశ్వరరావు,బాపట్ల వీరిద్దరు కలసి దొంగతనాలకు పాల్పడి చేబ్రోలు సినియా థియేటర్ ఎదురుగా ఉన్న ఇంటిలో దొంగతనం చేసినట్లు పోలీసులు తెలిపారు.సెప్టెంబర్ 2వ తేదిన ఉమ్మినేని సుబ్బారావు,ఇంట్లో నక్లీసు,రెండు



ఉంగరాలు,చెవి పోగులు,రెండు శవర్ల నల్లపూసల గొలుసు,చంపచేరీలు,రెండు ఉంగరాలు పాపిటబిళ్ళ,వెండి చెంబు,వీటి విలువ మూడు లక్షలు విలువ గలిగినవి వీరిద్దరును గుంటూరు క్రైమ్ వారి సహకారంతో చిలకలూరిపేట అడ్డరోడ్లో అరెస్టు చేసి ఎస్సై అశోక్, బాపట్ల జిల్లాకోర్టులో ప్రవేశపెట్టారు.

# ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహన

**చిలకలూరిపేట,నవంబర్7,ప్రభాతవార్త:** క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో చీరాల రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓమేగా హస్పటల్ గుంటూరు వారి సహకారంతో ఈ కార్యక్రమం ఎర్పాటుచేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ గీతా రుక్మిణి



మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాదిని తొలి దశలో తెలుసుకుంటే నివారణ సులభమని అన్నారు. గురించి అవగాహన కల్పించి అనంతరం సలహలు, సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు ప్రశాంతి, డాక్టర్ భాగ్యలక్ష్మి,డాక్టర్ శివరాంప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు నల్లపాటి రాజ్యలక్ష్మి, సెక్రటరీ యన్ జయలక్ష్మి, ఫాస్ట్ ప్రెసిడెంట్ గట్టు సరోజని, ఓమేగా ఆసుపత్రి పిఆర్ఓ లాల్ అహ్మద్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం డాక్టర్ గీతా రుక్మిణీని క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# సీనియర్ పాత్రికేయుడు రాంజీనాయక్ మృతి

**చిలకలూరిపేట, నవంబర్7, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు రాంజీనాయక్ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. రాంజీనాయక్ వివిధ దినపత్రికలలో పాత్రికేయుడుగా సుధీర్ఘకాలం పనిచేశారు. కాగా వారి భౌతికదేహన్ని సోమవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, చిలకలూరిపేట పాత్రికేయులు, 34వ వార్డు



కౌన్సిలర్ కోటానాయక్ సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# 'అవోపా', పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వధూవరుల పరిచయవేదిక

**చిలకలూరిపేట,నవంబర్7,ప్రభాతవార్త:** ఆవోపా, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్యవైశ్య వధూవరుల పరిచయవేదిక కార్యక్రమం స్థానిక చౌత్రాసెంటర్ లోగల శ్రీ వేంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుండి 100 మంది ఆర్యవైశ్య వధూవరులు హజరై పరిచయవేదికలో పాలు పంచుకున్నారు.



పరిచయ వేదిక సభకు ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్టి శ్రీరాములు అధ్యక్షత వహించారు. వేదికపై వధువు, వరులను సభ్యులు సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర పిఆర్ఓ మురికిపూడి ప్రసాద్, ఆవోపా అధ్యక్షుడు ఆలపాటి వెంకట్రావు, సెక్రటరి కొలిశెట్టి సతీష్,కోశాధికారి రాజ్యలక్ష్మీ, ఉపాధ్యక్షుడు కెవియస్ కృష్ణుడు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, సెక్రటరి దామిశెట్టి నాగేంద్రం, కోశాధికారి పొత్తూరి బ్రహ్మానందం,ఉపాధ్యక్షుడు రాచమల్లు సూర్యారావు, మాజేటి నరేంద్ర, చిలకల రామలింగేశ్వరరావు, తవ్వా నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వీరమ్మకాలనీ వృద్ధాశ్రమంలో అన్నదానం

**రాజుపాలెం, నవంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని వీరమ్మకాలనీలో గల దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. కోటనెమలిపురం గ్రామ వైకాపా నాయకులు బాసు రమణారెడ్డి ఆర్ధిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి కుటుంబసభ్యులు, బాసు సుబ్బారెడ్డి, బాసు యోగేంద్రరెడ్డి, పెరుమళ్ళరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు గరికపాటి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక 'సత్య' వ్రతాలు

**అచ్చంపేట, నవంబర్ 7 ప్రభాతవార్త :** కార్తీకమాసం సోమవారం సందర్భంగా స్థానిక శివాలయం నందు సామూహిక సత్య నారాయణస్వామి వ్రతాలు జరిగాయి. గంగాసమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం నందు ఉదయాన్నే మహిళలు అందరూ కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.



అనంతరం మహిళలు సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 క్రీడాకారుల ఎంపికలు

**గుంటూరు కల్చరల్, నవంబర్ 7, ప్రభాతవార్త :**

గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వివిధ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపికలు ఈనెల 10,11,12వ తేదీల్లో జరుపుతున్నట్లు క్రీడాకారుల 1జనవరి 2004 తర్వాత పట్టినవారు తమ పదవ తరగతి మార్కుల మెమోరాండం,ఆధార్‌కార్డులతో ఉదయం 8గంటలకల్లా సంబంధిత కేంద్రాల్లో హాజరుకావాలని కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు.10వ తేది స్థానిక గుంటూరు ప్రభుత్వ బాలికల కళాశాలలో టేబుల్ టెన్నిస్,రైఫిల్ షూటింగ ,టెన్ని కాయిట్,బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో రైఫిల్ షూటింగ్ జరుగుతాయని చెప్పారు.11వ తేది వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలో క్రికెట్,బాస్కట్‌బాల్ ఎంపికలు,12వ తేది అమరావతి ధరణికోట చరితారెడ్డి డిఫెన్స్ అకాడమీలో జిమ్నాసిజం,బాక్సింగ్ ఎంపికలు జరుగుతాయని సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మంగళగిరి ఎయిమ్స్‌లోనూ 'వైఎస్సార్ ఆరోగ్యశ్రీ' సేవలు

## --ఎయిమ్స్ అధికారులు,సిబ్బందితో మంత్రి రజని ప్రత్యేక భేటీ

**మంగళగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త :** మంగళగిరిలోని ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిధిలోనికి తీసుకురాబోతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ,వైద్య విద్య మంత్రి విడదల రజని తెలిపారు.మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థను (ఎయిమ్స్) సోమవారం మంత్రి విడదల రజని సందర్శించారు.ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలపై రోగులతో ప్రత్యేకంగా మాట్లాడారు.అన్ని విభాగాల్లో మంత్రి కలియతిరిగారు.వైద్య పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం ఎయిమ్స్ అధికారులు,సిబ్బందితో కాన్ఫరెన్ హాల్లో ప్రత్యేకంగా భేటి అయ్యారు.అనంతరం మంత్రి మీడియాతో మాటాల్డారు...ఎయిమ్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు.అతి త్వరలోనే ఇక్కడ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోనికి వస్తాయని తెలిపారు.పేద ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

**--ఎయిమ్స్‌లో తాగునీటి శాశ్వత పరిష్కారానికి పనులు ప్రారంభం**

ఎయిమ్స్‌కు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆత్మకూరు రిజర్వాయర్ నుంచి రూ.7.74కోట్ల ఖర్చుతో పైపులైన్ పనులు మొదలుపెట్టామని చెప్పారు.సోమవారం నుంచే పనులు ప్రారంభమయ్యాయన్నారు.తాత్కాలికంగా ఈ సమస్యల లేకుండా చేసేందుకు మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రోజుకు 3.5లక్షల లీటర్ల నీటిని ఉచితంగా సరఫరా చేస్తున్నామని చెప్పారు.మరో లక్ష లీటర్ల నీటిని అత్యవసర సమయాల్లో వాడుకునేందుకు వీలుగా ప్రతిరోజు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.విస్తరణలో భాగంగా రోజుకు అదనంగా మరో 3లక్షల నీరు అవసరమని తమకు ఎయిమ్స్ నుంచి అభ్యర్థల వచ్చిందని,రోజుకు ఈ 3లక్షల లీగర్ల నీటిని విజయవాడ మున్సిసల్ కార్పొరేషన్ నుంచి కూడా అదనంగా ఉచితంగా అందజేస్తున్నామని వివరించారు.





**--ఎయిమ్స్‌కు కరెంటు,రోడ్లు సమకూర్చాం**

ఎయిమ్స్‌కు మౌలిక సదుపాయాలైన కరెంటు జగనన్న ప్రభుత్వమే ఇచ్చిందన్నారు.రూ.35కోట్లతో 132కెవి సబ్‌స్టేషన్‌ను జగనన్న ప్రభుత్వం ఎయిమ్స్‌కోసం నిర్మించి ఇచ్చిందన్నారు.దాదాపు రూ.10కోట్ల వ్యయంతో రోడ్లు,డ్రైనేజీ పనులను తమ ప్రభుత్వమే చేపట్టిందన్నారు.

**--ప్రభుత్వ సహకారం పరిపూర్ణంగా ఉంది.**

**--ఎయిమ్స్ డైరెక్టర్ త్రిపాఠి**

ఎయిమ్స్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమకు పూర్తిగా సహాయ సహకారాలు అందజేస్తుందని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ త్రిపాఠి ఈ సందర్భంగా సంతోషాన్ని వ్యక్తంచేశారు.ప్రభుత్వం దృష్టికి ఏ సమస్యను తీసుకెళ్ళినా...వెనువెంటనే స్పందించి పరిష్కరిస్తున్నారన్నారు.మంచినీటి సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జీవో విడుదల చేసిందని,పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు,ఎయిమ్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనంత జిల్లా కలెక్టర్‌పై జెసి ప్రభాకర్‌రెడ్డి దురుసు ప్రవర్తన

## కలెక్టర్ గన్‌మెన్‌ను తోసేసిన జెసి
## కలెక్టర్ ఎదుటే.. పేపర్లు విసిరేత

### సజ్జలదిన్నె భూ వివాదమే దీనికి కారణం

అనంతపురం, నవంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ టీడీపీ నేత మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి అనంతపురం జిల్లా కలెక్టర్‌పై దురుసుగా ప్రవర్తించారు. భూ వివాదంపై మీరు ఏం చేశారంటూ పేపర్లు చూపిస్తూ వాగ్వివాదానికి దిగారు. కలెక్టర్‌తో వాగ్వివాదానికి జెసి ప్రభాకర్‌రెడ్డి దిగిన సమయంలో కలెక్టర్ గన్‌మెన్ జెసి ప్రభాకర్‌రెడ్డిని అడ్డుకునేందుకు యత్నించారు. ఈ సమయంలో జెసి ప్రభాకర్‌రెడ్డి రెండు చేతులతో గన్‌మెన్‌ను తోసేశారు. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన ఎక్కడో కాదు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామానికి చెందిన కోట్లాది రూపాయలు విలువ చేసే 7 ఎకరాల ప్రభుత్వ భూములకు సంబం ధించి తాను ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1907 నుంచి అది ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉదని, అయితే ఎమ్మెల్యే చెప్పాడని ఆ భూములకు సంబంధించి అడ్డగోలుగా వ్యవహరించారని జెసి ఆక్రోశం వెల్లగక్కారు. తన వైఖరితో ఎప్పుడూ వార్తల్లో నిలిచే జెసి ప్రభాకర్‌రెడ్డి మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. సోమవారం అనంతపురంలోని కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమానికి స్వయంగా హాజరై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిపై ఫైర్ అయ్యారు. కలెక్టర్ అంటే పేదోళ్లకు న్యాయం చేయాలని స్పందన ఉండేదే న్యాయం చేసేందుకని, కలెక్టర్‌గా మీరు సరిగా స్పందించ లేదంటూ మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌ను నిలదీశారు. కలెక్టర్ ఈ సందర్భంగా ఒకే ఒకే అనగా ఏంది ఒకే ఏమీ స్పందించడం లేదు, ఏమీ చర్యలు తీసుకోలేదంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో కలెక్టర్ గన్‌మెన్ చొరవతో జెసి ప్రభాకర్‌రెడ్డిని అడ్డుకునేందుకు యత్నించగా గన్‌మెన్‌నే జెసి ప్రభాకర్‌రెడ్డి తోసివేయడం జరిగింది. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి తాను తెచ్చిన సజ్జలదిన్నె భూములకు సంబంధించి వివరాలను కూడా కలెక్టర్‌కు చూపించేందుకు యత్నించారు. ఒకానొక సమయంలో జెసి ప్రభాకర్‌రెడ్డి తాను తెచ్చుకున్న పేపర్లను టేబుల్‌పైకి విసిరేసి వెళ్లిపోయారు. ఈ విషయంపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తగిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని చెబుతూ అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ సందర్భంగా విలేకర్లతో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ..2022 సంవత్సరం జనవరి 4వ తేదిన సజ్జల దిన్నెప్రభుత్వ భూములకు సంబంధించిపూర్తి వివరాలతో కలెక్టర్‌కు సమర్పించానన్నారు. ప్రభుత్వ భూములు దుర్వినియోగం చేస్తున్నారని, పూర్తి వివరాలతో అధికారులకు నివేదించినా తగిన చర్యలు తీసుకోలేదన్నారు. 1907 నుంచి అది ప్రభుత్వ భూమి అన్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. సజ్జల దిన్నె దగ్గర ఈ భూమి 7 ఎకరాలుందని అక్కడ ఎకరా 9 నుంచి 10 కోట్లునడుస్తోందని కోట్లాది రూపాయల భూమికి సంబంధించి దురాక్రమణకు సంబంధించి అధికారులు చర్యలు తీసుకోకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు అంటే ప్రజల్లో మంచి గౌరవం ఉందని , మీరు కూడా సరిగా స్పందించకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు.

**కలెక్టర్ నాగలక్ష్మి స్పందన:** నా పనితీరుపై అభ్యం తరం ఉంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకో వచ్చని అయితే కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమానికి వచ్చి గట్టిగా అరవడం తప్పు అని జిల్లా కలెక్టర్‌నాగలక్ష్మి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తీరును తప్పు బట్టారు. మున్సిపల్ చైర్మన్‌జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన రెండు ఫిర్యాదులు పరిశీలనలో ఉన్నాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. సజ్జల దిన్నె భూములు నిబంధనల మేరకు ఎన్‌ఓసి జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఫిర్యాదు చేసే ఆలోచన లేదని ఆమె విలేకర్లకు వెల్లడించారు.

# కోటిదీపాలతో శోభిల్లిన ఇంద్రకీలాద్రి

## జ్వాలాతోరణ ప్రజ్వలనలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



అఖండ దీపం ప్రజ్వలన చేస్తున్న డిప్యూటి సిఎం కొట్టు సత్యనారాణ

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 7, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో సోమవారం రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన తదితర పూజాధికాలు నిర్వహించారు. అలాగే కార్తీక పౌర్ణమి ప్రదోషకాలంలో ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ఘాట్‌రోడ్డు శ్రీ కామధేను అమ్మవారి ఆలయం నుండి ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి మీదుగా శ్రీ మల్లిఖార్జున మహా మండపము వద్దకు చేరుకున్నది. అలాగే సాయంత్రం గం.6.30లకు ఆలయ స్థానాచార్యులు, వైదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్వాలాతోరణంలో ముందుగా ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు అఖండ దీపం ప్రజ్వలన తదుపరి జ్వాలాతోరణం గావించారు. కార్యక్రమంలో వీరితో తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో భక్త జనావళి పాల్గొని కోటి దీపాలు వెలిగించి, ఇంద్రకీలాద్రిని దీపకాంతులతో ముంచెత్తారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు. అలాగే మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8 నుండి సాయంత్రం 6.30 వరకు ఉపాలయాలతో సహా ఆలయ కవాట బంధనము గ్రహణ మోక్షకాల అనంతరం ఆలయ కవాట ఉద్ఘాటన చేసి దేవతా మూర్తులకు స్నపనాబిషేకములు, అర్చన, మహానివేదన, హారతి అనంతరం ఆలయ కవాట బంధనము నిర్వర్తించబడుతుంది. 8న గ్రహణం సందర్భంగా ఉదయం 8 గంటల లోపు పూర్తిఅయ్యే ఆర్జిత సేవలు అనగా సుప్రభాత సేవ, ఖడ్గమాలార్చన, గణపతి హోమం, నవగ్రహ శాంతి హోమం, రుద్రహోమం మాత్రమే నిర్వహించబడతాయి. ఉదయం 7 గంటల తరువాత నిర్వర్తించే ఆర్జిత సేవలైన లక్ష కుంకుమార్చన, శాంతికళ్యాణం, శ్రీ చక్ర నవావరణార్చన, చండీహోమం, పంచహార తులు, పల్లకీ సేవ మొదలైన సేవలు అన్నియు నిలుపుదల చేయబడతాయని, బుధవారం (9వ తేదీన) ప్రతి నిత్యము లాగానే యధావిధిగా ఆలయ దర్శనాలు ఆర్జిత సేవలు కొనసాగుతాయని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు.

**నిత్యన్నదాన విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు బెంగుళూరుకు చెందిన వి.చిట్టిబాబు కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు రూ.1,00,116/-లు విరాళముగా అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానం తరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, శేష వస్త్రము, ప్రసాదము అందచేశారు.

# ఆదూరుపల్లిలో స్వల్ప భూకంపం

**చేజర్ల,నవంబర్7,ప్రభాతవార్త:** చేజర్ల మండలం ఆదూరుపల్లిలో సోమవారం ఉదయం స్వల్పంగా భూమి కంపించడంతో గ్రామస్తులు భయాందోళనచెందారు . ఒక్క సెకనుపాటు భూమి కదిలినట్లు అనిపించడం , ఇళ్ళలోని వస్తువులు కిందపడడంతో అర్థంకాక తీవ్ర అవస్థలు పడ్డారు. భూకంపం తగ్గిందని తెలిసిన వెంటనే ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం దావానలంలా వ్యాపించడంతో రాష్ట్రం నలుమూలల నుంచి ఫోన్‌లతో బిజీ అయ్యారు.

# బోయవాల్మీకులను ఎస్టీలో చేర్చడంలో ప్రభుత్వం ఓట్ల రాజకీయ కుట్ర

## అరకు పార్లమెంట్ జనసేన ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య

**రాజవొమ్మంగి, నవంబరు 7, ప్రభాతవార్త:** బోయి వాల్మీకులను ఎస్టీలో చేర్చాలనే ఆలోచన ప్రభుత్వం ఓట్ల రాజకీయ కుట్రతో గిరిజనులకు తీవ్ర అన్యాయానికి తలపెడుతుందని అరకు పార్లమెంట్ జనసేన ఇన్‌చార్జి డా.వంపూరి గంగులయ్య ఆరోపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగిలో శనివారం జనసేన మండల అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు అద్యక్షతన జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం పాత్రికేయులు సమావేశంలో డా.గంగులయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 34 గిరిజన ఉపతెగలు కలిపి 30 లక్షలు మంది ఉంటే, అన్ని రంగాలుల్లో అభివృద్ధి చెంది 40 లక్షలు జనాబా గల బోయి వాల్మీకులను ఎస్టీ జాభితాలో చేర్చడం వలన గిరిజనులకు ఉద్యోగ, ఉపాది, వ్యవసాయ అన్ని రంగాలుల్లో తీవ్ర నష్టం జరుగుతుందని వెల్లడించారు. హడావిడిగా జిల్లాలు విభజన చేసి రంపచోడవరం నియోజకవర్గానికి జిల్లా కేంద్రం 300 కి.మీ. దూరంలో ఉందని అన్నారు. పరిపాలనా సౌలభ్యం అంటే ఇదేనా అని వెల్లడించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తలు రెన్యూవల్ చేయలేదని, అనారోగ్యాలతో గిరిజన విద్యార్థులు మరణిస్తున్నారని ఆరోపించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటే ముఖ్యమంత్రికి అభద్రతా బావంతో ఉన్నారన్నారు. ప్రజలు రాష్ట్రపాలన పట్ల అసంతృప్తి ఉన్నారని, గద్దెనుండి దించడానికి చూస్తున్నారన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 900 జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యారన్నారు. రాబోయే ఎన్నికల్లో రంపచోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. జనసేన అధికారంలోకి వస్తే రంపచోడవరం ప్రత్యేకజిల్లా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రహదారుల గోతులను పూడ్చలేని స్థితిలో పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్ ను ప్రకటించిన పార్టీకి మాత్రమే జనసేన మద్ధత్తు ఉంటుందన్నారు.కార్యక్రమంలో డా.వంపూరి గంగులయ్య, ఉమ్మడి తూ.గో.జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కాకి స్వామి, ఏడుమండలాల మండలఅద్యక్షులు పాపోలు శ్రీనివాస్, కుంజం సిద్దు, చారపు వెంకట రాయుడు, బొదిరెడ్డి త్రిమూర్తులు, జయరాం, కొచ్చా లోకేష్, పళ్ల అప్పారావు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# జిఎంసీ 'స్పందన'కు 38 అర్జీలు

**గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 7, ప్రభాతవార్త :** స్థానిక సమస్యల పరిష్కారం కొరకు ప్రతిసోమవారం నగరపాలక సంస్థ నిర్వహించే స్పందనలో వచ్చిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని స్పందన అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కరించాలని విభాగాధిపతులకు నగరపాలక సంస్థఅదనపు కమీషనర్ పి.రోజా తెలిపారు.నగర కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు అదనపు కమీషనర్ సోమవారం కమీషనర్ చాంబర్‌లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు



కమీషనర్ అధికారులతో మాట్లాడుతూ స్పందనకు అందే ఫిర్యాదుల పరిష్కారం పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని,నిర్దేశిత గడువులోగా ఫిర్యాదులు పరిష్కారంచేయాలన్నారు.స్పందనలో వచ్చే ఫిర్యాదలు పరిష్కారంలో ఎటువంటి అలసత్వం వహించవద్దని,నిర్ధేశిత గడువులోగా ఫిర్యాదులు అర్జీలు పరిష్కరించాల్సిన భాద్యత విభాగాధిపతిదేనని తెలిపారు.వార్డు సచివాలయాల్లో కూడా ప్రతిరోజు మధ్యాహ్నం 3నుంచి 5గంటల వరకు స్పందన జరగాలని,స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సచివాలయాల్లో అర్జీలు అందించాలని, అందిన అర్జీలను సత్వరమే పరిష్కరిం చాలని ఆదేశించారు.స్పందన లో 38ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 12,ఇంజనీ రింగ్ విభాగం 10, ప్రజారోగ్య విభాగం 9, ఉపాసెల్ 1, ఫిర్యాదు అందాయని, ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో బి.శ్రీనివాసరావు,డిప్యూటి సిటి ప్లానర్ కోటయ్య,సిఎంఒహెచ్ డాక్టర్ విజయలక్ష్మీ,ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్,ఏసిపిలు,ఆర్ఓలు ఈఈలు,ఎస్ఎస్‌లు పాల్గొన్నారు.



కృష్ణా స్విమ్మర్స్ నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు

# కృష్ణా స్విమ్మర్స్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**జగ్గయ్యపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల ముక్త్యాల గ్రామంలోని పవిత్ర కృష్ణానది ఒడ్డునగల స్విమ్మర్స్ కమ్యూనిటీ భవనంలో సోమవారం ఉదయం కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్‌నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు సభ్యులతో ప్రమాణం చేయించారు. అధ్యక్షునిగా పిన్నెల్లి పాండురంగారావు, కార్యదర్శిగా తేజావత్ కోటేశ్వరరావు, కోశాధికారిగా చింతలచెరువు హుస్సేన్, కార్యవర్గ సభ్యులుగా మల్లెల రమేష్, లక్ష్మీ న్నారాయణ, నీలకంఠ కృష్ణమోహన్, పసుపులేటి అంజి, కాప హరి, వేణు, నాగిరెడ్డి, ఏసుపాదం, ఆవుల లింగయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, గోగుశెట్టి వెంకట మహేశ్వరరావు (మహేష్), చెరుకూరి రమేష్, యన్నాకుల రమేష్ తదితరులు పాల్గొని నూతన కమిటి సభ్యులను అభినందించారు. అనంతరం బేకరి రాజు సభ్యులకు అల్పాహార విందు ఏర్పాటుచేశారు.

# చంద్రబాబుపై నందిగామలో రాయి విసిరిన ఘటనపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** నందిగామలో టీడీపీ అధినేత చంద్రబాబు కాన్వాయ్‌పై రాయి విసిరిన ఘటనపై తెలుగుదేశం నాయకుల బృందం ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు ఫిర్యాదు చేసింది.ఈ ఘటనపై నామ మాత్రంగా బెయిలబుల్ కేసు నమోదు చేయటాన్ని తప్పుపడుతూ అనుమానితుల ఫోటోలు కుడా తెలుదేశం అధిష్టానం విడుదల చేసింది.ఈ విషయంలో దాడి బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని.నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని టీడీపీ బృందం గవర్నర్ హరిచందన్‌కు విజ్ఞప్తి చేసింది.ఆయనకు విజ్ఞాపన పత్రాన్ని ఈ మేరకు అందజేసింది.గవర్నర్‌తో బేటీ అనంతరం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మీడియాతో మాట్లాడుతూ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించినందునే చంద్రబాబుపై దాడికి యత్నం జరిగిందన్నారు.ఐసీసీ సెక్షన్ 324 చట్టం కింద కేసు పెట్టి పోలీసులు ఈ కేసును ప్రహసనంగా మార్చారన్నారు,విశాఖలో మంత్రి కారుకు దెబ్బ తగిలితే హత్యాయత్నం కేసు పెట్టారన్నరు,ఇక్కడ దాడి జరిగి రక్తం కారినా బెయిల్‌బుల్ సేక్షన్ పెట్టడం దురా ్మర్గమన్నారు. మాజీ ఎంఎల్ఏ బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అసాంఘిక శక్తులు,రౌడీ షీటర్లులు దగ్గరుండి పోలీసులే ప్రోత్సహించారన్నారు.కాబోయే ముఖ్యమంత్రి మీద దాడి జరిగితే రూ.100 జరిమానా కట్టి బెయిల్ మీద వచ్చే పెట్టీ కేసు పెట్టడం దురా ్మర్గమన్నారు.రాజకీయ కక్ష సాధింపు కోసం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకున్న తీరుపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసామని తెలిపారు.

## బంగాళాఖాతంలో 9న అల్పపీడనం, ఆంధ్రాపై స్వల్ప ప్రభావం

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** నైరుతీ బంగాళాఖాతం, శ్రీలంక తీరప్రాంతాల్లో ఈనెల 9న అల్పపీడనం ఏర్పడబోతుందని, ఇది తమిళనాడు, పుదుచ్చేరి తీరాల వైపు కదులుతూ స్వల్పంగా బలపడే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. ఇది పుదుచ్చేరి, చైన్నెల మధ్య 11, 12 తేదీల్లో తీరం దాటే సూచనలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. దీని ప్రభావం ఆంధ్రాపై స్వల్పంగాను, తమిళనాడు, చెన్నై పట్టణంపై ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఏపి, యానంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నాయని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మూడు రోజుల్లో చెదురు మదురు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

# తెనాలి సుందరీకరణకు చర్యలు

## : చైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్

**తెనాలి, నవంబర్ 7, ప్రభాతవార్త:** తెనాలి పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు మునిసిపల్ చైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అన్నారు. పట్టణంలో రోడ్లవెంబడి పిచ్చిమొక్కలు, అవరోధాలుగా ఉండే చెట్లను తొలగించేందుకు రూ.3లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన బ్రష్ కట్టర్లను సోమవారం చినరావూరుపార్కు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 9 డివిజన్లకు సంబంధించి



శానిటరీ ఇనస్పెక్టర్లకు అందజేసినట్టు తెలిపారు. . ఈసందర భ్ంగా ఆమె మాట్లాడుతూ పట్టణ సుందరీకరణలో భాగంగా ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మునిసిల్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, గుంటూరు కోటేశ్వరరావు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి'

**గుంటూరు, నవంబరు 7, ప్రభాతవార్తః**
రాష్ట్రంలోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తోందని ఎమె ్మల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్నాయి. వారోత్సవాలకు సంబంధించి కరపత్రాల ఆవిష్కరణ సోమవారం జరిగింది. కార్యక్రమానికి అప్పిరెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా సీఎం జగన్ గ్రంథాలయాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని చెప్పారు. దశల వారీగా డిజిటలైజేషన్‌కు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాల్లో వారోత్సవాలను ఘనంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సూచిం చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ కార్యదర్శి చిన్నసాని శ్రీనివాసరెడ్డి, ఉపగ్రంథపాలకులు కె.ఝాన్సీలక్ష్మి, సినీయర్ అసిస్టెంట్ ఎం.సీతారామయ్య, అసిస్టెంట్ లైబ్రేరియన్ కె.చిన్నపరెడ్డి, గ్రంథాలయ అధికారులు నంద్యాల నాగిరెడ్డి, ఐవీ దుర్గారెడ్డి, టైపిస్ట్ రాజేష్, టి.విజయ్‌కుమార్, విశ్రాంత గ్రంథపాలకులు వీవీ రమణ, ఎస్.ఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

# 'భావితరాలకు ఆదర్శప్రాయుడు ఆచార్య ఎన్జీ రంగా'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 7, ప్రభాతవార్త :** భారత స్వాతం త్ర్య సమరయోధుడిగా,పార్లమెంట్ సభ్యునిగా,రైతు నాయకుడిగా విశేష సేవలందించిన నీతివంతమైన నిరాడంబర జీవితం గడిపిన ఆచార్య ఎన్ జ రంగా భావితరాలకు ఆదర్శప్రాయుడు,మార్గదర్శి అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులరి ్పంచారు.సభలో ఏపి లాయర్ల ఫోరం కన్వీనర్ ఎ.హరి మాట్లాడుతూ 1930లో గాంధీ పిలుపుతో భారతస్వాతం త్ర్య ఉద్యమం వైపు అడుగేసిన రంగా ఖద్దరు కట్టి గాంధీటోపి పెట్టారన్నారు.ఆయన భార్య భారతీదేవితో కలసి సత్యగ్రహ ఉద్యమాల్లోకి దిగారు.రైతులు సంక్షేమం కోసమే జీవితాంతం కృషిచేశాడన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్ జ రంగా సమకాలీన అంశాలపై అనేక రచనలు చేశారన్నారు.ఆంగ్లంలో 65,తెలుగులో 15పుస్తకాలు రాశారని ఎందరినో ప్రజానాయకులుగా తీర్చిదిద్దారన్నారు.తొలుత రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .కార్యక్రమంలో ఆర్.ఎల్.ప్రసాద్ చం ద్రయ్య,మురళీకృష్ణ తదితరులు నివాళులర్పించారు.

# నార్త్ ప్యారిష్ చర్చిలో కనికరయుత కార్యముల పండుగ

**గుంటూరు విద్య, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఆంధ్ర సౌవారి ్తక లూథరన్ సంఘం మధ్యమ గుంటూరు సినడ్ ఆధ్వర్యంలో నార్త్ ఫ్యారిష్ చర్చిలో సోమవారం సినడ్ బిషప్ చర్చి ప్రధాన సంఘ కాపరి రైట్ రెవ.ఎస్.జె.బాబురావు నేతృత్వంలో కనికరయుత కార్యముల పండుగ 2022 ఎన్.ఎం.ఎస్ గుంటూరు ఫిల్డ్ సంఘ పరిచర్య కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఏఈఎల్‌సీ మోడరేట్ బిషప్ కె.ఎఫ్.పరదేశీబాబు ముఖ్యఅతిధిగా విచ్చేసి ముఖ్య వాక్య పరిచయరం అందించారు.జాతీయ మిషనరీ సంస్థ సేవలు మరింతగా విస్తరించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.మత్తయి సువార్త 4వ అధ్యాయంలోని పలు వాక్యాలను అర్ధవంతమైన రీతిలో వివరిస్తూ సంఘాన్ని అధ్యాత్మిక అంశాలతో



బలాన్ని చేకూర్చుతూ దిశా నిర్ధేశాన్ని అందించారు.మద్యమ గుంటూరు సినడ్ బిషప్ రైట్ రెవ.ఎస్.జె.బాబురావు,మాట్లాడుతూ నార్త్ ప్యారిష్ నా పక్కన నిలబడటం వలన సంఘ రక్షణకు నన్ను మరింతగా ప్రేరేపిత అంశంగా దేవుని పిలుపు ఉందన్నారు.ఏసుక్రీస్తును వెంబడింపులోనే సకల విశ్వాసం నమ్మిక ఉందని అన్నారు.కనికరయుత కార్యాముల పండుగ కార్యక్రమంలో పలువురు చర్చి సంఘ కాపరులు,క్రైస్తవ మత పెద్దలు,సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగురుధామ్‌లో కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి,జ్వాలా తోరణం



పౌర్ణమిరాత్రి జ్వాలా తోరణం నుండి వెలుపలకు వస్తున్న భక్తులు

**జగ్గయ్యపేట, నవంబర్ 7, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలోని శ్రీగురుధామ్‌లో సోమవారం రాత్రి విశేషమైన కార్యక్రమాలు సంప్రదాయసిద్ధంగా వైభవంగా జరిగాయి. ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతుల ఆధ్వర్యంలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు ఏర్పాటుచేసిన జ్వాలా తోరణ ప్రవేశ కార్యక్రమం పండు వెన్నెల్లో అద్వితీయంగా జరిగింది. కార్తీక దీపోత్సవం, క్షీరామృతపాన కార్యక్రమాలను భక్తులు నిర్వర్తించి సద్గురు మూర్తిని దర్శించుకున్నారు. వెంకటరమణ భక్తులకు కార్తీక పౌర్ణమి సందేశం అందిస్తూ అనుగ్రహభాషణ చేశారు. మరణాంతరం జ్వాలా ద్వారంలో నడిచివెళ్ళాల్సి వస్తుందని, అదే ప్రాయశ్చితం కార్తీక పౌర్ణమినాడు జ్వాలా తోరణ ద్వారం గుండా నడిస్తే నరకలోక యాతనల నుండి విముక్తి లభిస్తుందనే సనాతన ధర్మ శాస్త్ర విశ్వాసంతో ఈకార్యక్రమాన్ని భక్తిప్రపత్తులతో జరుపుకుంటామని వివరించారు. మన ఆనందాన్ని ప్రపంచానికి, ఇతరులకు అందించటమే జ్యోతి ప్రజ ్వలనలోని అంతర్యమని పేర్కొన్నారు. మంచి ఆలోచనే శివార్చన, దీపారాధన, జాగరణ అవుతుందన్నారు. ప్రతి మనసులో అంతరాత్మ ప్రబోదించే మంచి ఆలోచనే శివార్చనగా దీపారాధనగా, జాగరణగా అంతరంగంలోని పవిత్రతకు సంకేతంగా నిలవాలన్నారు. మనలోని జ్యోతికి ప్రతీకగా దీపాలు వెలిగిస్తామని, అదే అంతర్‌జ్యోతితో ఇతరులకు సహాయపడటం జ్యోతిని ఆరాధించటమేనన్నారు. కాగా సద్గురు సన్నిధానంలో పల్లకీ సేవ, కైలాసగిరిపై కార్తీక జ్యోతి ప్రజ్వన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వందలాదిమంది భక్తులు జ్వాలాతోరణం, కార్తీక పౌర్ణమి వేడుకల్లో పాల్గొని ఉసిరి చెట్టు కింద దీపారాధన, దైవార్చన నిర్వహించారు.

# నేడు 11గంటలు శ్రీవారి ఆలయం మూత

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం నేటి ఉదయం మరోసారి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయం మూతవేస్తున్నారు. అన్ని రకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఏకంగా 11గంటల పాటు ఆలయ తలుపులు మూసివేస్తారు. చంద్రగ్రహణం మంగళవారం మధ్యాహ్నం 2.39గంటల నుంచి సాయంత్రం 6.27 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా నేటి ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటల వరకు ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. బ్రేక్ దర్శనం, శ్రీవాణి, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, అన్ని రకాల ప్రత్యేక దర్శనాలురద్దుచేశారు. కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

# నెదర్లాండ్స్‌కు పాక్ రిటర్న్‌గిఫ్ట్!





**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ సంచలనాలకు వేదిక అవుతోంది. అనుక్షణం ఉత్కంఠతతో సాగుతోంది. సూపర్12 చివరిరోజుకూడా అదేజరిగింది. సెమీఫైనల్‌రేసుకు పక్కా అనుకున్న దక్షిణాఫ్రికా ఊహించని రీతిలో ఇంటిముఖం పట్టింది. ఇంటికెళ్లేందుకు బ్యాగ్‌లుసిద్ధంచేసుకున్న పాకిస్థాన్ జట్టు అనూహ్యంగా సెమీస్‌కు దూసుకువెళ్లింది. నెదర్లాండ్స్ జట్టు. ఈ చిన్నజట్టు ఉత్తమ ఆటతీరుతో సఫారీలకు షాకిచ్చింది. ఆజట్టు సెమీస్ ఆశలను సఫాచేసింది. తన తొలిమ్యాచ్‌లోభారత్‌చేతిలో అనూహ్యంగా ఓటమి పాలయిన పాకిస్థాన్ ఆ తర్వాత జింబాబ్వేపైనా అదేరీతిలో ఓటమిపాలయి సెమీస్ అవకాశాలను సంక్లిష్టంచేసుకుంది. తర్వాత గ్రూప్‌లో మిగతా మ్యాచ్‌ల ఫలితాలకోసం ఎదురుచూసింది. దక్షిణాఫ్రికాను భారత్ ఓడించాలని పాకిస్థాన్ ఫ్యాన్స్‌కూడా ప్రార్థనలుచేసారు. అనంతరం భారత్‌ను బంగ్లాదేశ్ ఓడించాలని ఇదేవిధంగా కోరుకున్నారు. అయినా ఇవేమీ జరగలేదు. ఇక పాక్ ఆశలన్నీ వదిలేసుకున్న దశలో నెదర్లాండ్స్ సంచలనం నమోదుచేసింది. ఓటమి తర్వాత సఫారీలు మైదానంలో కంటతడిపెట్టుకున్నారు. దక్షిణాఫ్రికా ఓటమి పాలవడంతో అప్పటికే మెరుగైన రన్‌రేట్‌తో ఉన్న పాకిస్థాన్ అనూహ్యంగా సెమీస్‌రేసులోకి వచ్చింది. దీనికితోడు బంగ్లాదేశ్‌పై కాస్త కష్టపడటంతో మరోవిజయం నమోదుచేసి సెమీస్‌లోకి ఒకింత గర్వంగా అడుగుపెట్టింది. అయితే ఈ క్రెడిట్‌మొత్తం నెదర్లాండ్స్‌దే. డచ్ ఆటగాళ్లు ఇచ్చిన గిఫ్ట్‌కు పాక్‌ఫ్యాన్స్ థాంక్స్ చెపుతున్నారు. ఈక్రమంలో జట్టుకు పాక్ రిటర్న్ గిఫ్ట్‌కూడా ఇచ్చింది. పాక్ బంగ్లాదేశ్‌ను ఓడించడంతో నెదర్లాండ్స్‌కు తదుపరి టి20 ప్రపంచకప్‌లో పెద్దజట్లతోపాటు నేరుగా ఎంట్రీలభించింది. ఒకవేళ ఆమ్యాచ్‌లో బంగ్లాదేశ్ గెలిచి ఉంటే ఆరుపాయింట్లతో గ్రూపులో రెండోస్థానంలో నిలిచేది. అప్పుడు నెదర్లాండ్స్ నెక్ట్‌వరల్డ్‌కప్‌కోసం క్వాలిఫై మ్యాచ్‌లు ఆడాల్సి వచ్చేది. బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ విజయం సాధించి సెమీస్ బెర్త్‌ను ఖాయంచేసుకోవడంతోపాటు నెదర్లాండ్స్‌కు రిటర్న్ గిఫ్ట్‌కూడా ఇచ్చింది. సెమీస్‌లో ఇంగ్లండ్‌తో భారత్ ఈనెల పదవ తేదీ తలపడుతుంది. పాక్‌న్యూజిలాండ్‌నుతొమ్మిదవ తేదీ ఓడిస్తే చిరకాలప్రత్యర్థులమధ్య మరో ఆసక్తికరపోరుకు వేదిక సిద్ధం అవుతుంది. 2007 తరాహా మెగాఫైనల్‌పోరుజరగాలని అందులోభారత్ విజయం సాధించాలని టీమిండియా ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# హమ్మయ్య ఆ అంపైర్ సెమీస్‌కు లేడు..

## రిచర్డ్ కెటిల్‌బరోపై క్రికెట్‌ఫాన్స్ మండిపాటు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ మ్యాచ్‌లకు సంబంధించిన మ్యాచ్‌ప్రతినిధులు అంపైర్లు, రిఫరీ జాబితాను ఐసిసి సోమవారం విడుదలచేసింది. సిడ్నీ వేదికగా న్యూజిలాండ్ పాకిస్థాన్‌జట్లమధ్య తొమ్మిదిన తొలిసెమీస్‌కు ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా మరయిస్ ఎరాస్మస్, రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్‌లు ఉంటారు. రిచర్డ్ కెటిల్‌బొరో, మైఖేల్ గాఫ్‌లు థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా వెల్లడి అయ్యారు. ఈ మ్యాచ్‌కు రిఫరీగా క్రిస్‌బ్రాడ్ వ్యవహరించనున్నాడు. ఇక పదోతేదీ అడిలైడ్ వేదిగా భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరిగే రెండో సెమీస్‌కు కుమారధర్మసేన, పాల్ రిఫిల్ ఫీల్డ్ అంపైర్లుగాను, క్రిస్ గఫానీ, రాడ్‌టక్కర్ థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా డేవిడ్‌బూన్ మ్యాచ్ రిఫరీగా ఉంటారు. ఐసిసి టోర్నీల్లో టీమిండియాకు అచ్చిరాని అంపైర్‌గా ముద్రపడిన రిచర్డ్ కెటిల్‌బరో ఇంగ్లండ్‌తోమ్యాచ్‌కు ఐసిసి జాబితాలో లేకపోవడంతో భారత్‌పాన్స్ సంతోషంగా ఉన్నారు. కెటిల్‌బరో అంపైర్‌గా లేనందున టీమిండియా సెమీస్ గండం దాటినట్లేనని ఇంగ్లండ్‌పై గెలుపు మనదేనని ఫైనల్‌కు ఎవరువచ్చినా టీమిండియా విజయం ఆపలేరని ధీమాతో ఉన్నారు.

తొమ్మిదేళ్లుగా టీమిండియా ఐసిసి టైటిల్ గెలవకపోవడానికి పరోక్ష కారణం అయిన కెటిల్‌బోరో లేదుకాబట్టి రోహిత్‌సేన విజయంలాంఛనమేనన్న వాదన వినిపిస్తోంది. అయితే 2013నుంచి ఐసిసి టోర్నీల్లో కెటిల్‌బరో అంపైర్‌గా వ్యవహరించిన ప్రతి నాకౌట్ మ్యాచ్‌లోను టీమిండియా ఓటమి పాలయింది. దీనితో కెటిల్‌బోరోపై భారతీయుల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.



# సూర్య క్రీజులో ఉంటే బౌలర్లకు వణుకే

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లోసెమీస్‌పోరులో రెండోమ్యాచ్‌గా జరిగే ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌పైనే అందరి ఫోకస్ పడింది. భారత్‌జట్టులో ఎస్కేవైను ఓడించడమే లక్ష్యంగా ఇంగ్లండ్‌జట్టుకెప్టెన్ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో సెమీస్ మ్యాచ్‌లో ఇపుడు ఇతర బౌలర్లకు సూర్యకుమార్ అంటే వణుకుపుడుతున్నట్లు స్పష్టం అవుతోంది,. భారత్ అంటేనే అక్కసుతో రగిలిపోయే పాకిస్థాన్‌నుంచి కూడా సూర్యకుమార్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి. మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ అయితే ఎస్కేవైను పొగడ్తలతో ముంచెత్తాడు. విరాట్ కోహ్లీ ఆటతోకాకుండా మాస్‌ఆటతో ఎస్కేవై రెచ్చిపోతున్నాడని ఫీల్డ్‌కు తగ్గట్లు తన బ్యాటింగ్‌లోమార్పులుచేసుకుని పరుగులు సాధిస్తున్నట్లు తెలిపాడు. ఎస్కే యాదవ్ స్ట్రైకింగ్‌లో ఉంటే ఎలాంటి ఫీల్డింగ్ పెట్టాలో తెలియక ప్రత్యర్థి కెప్టెన్లు తలలు బాదుకుంటున్నారు. ఇక బౌలర్లు అయితే ఎటువంటి బంతులు వేయాలో అర్థంకాక బౌలింగ్‌ను మర్చిపోతున్నారు. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్‌లోని అసలైన మిస్టర్ 360 ఆటగాడని ప్రపంచం చూసింది. ఔట్‌సైడ్ స్టంప్‌వేసిన బంతులను ఫైన్‌లెగ్ స్క్వేర్‌లెగ్ దిశలతోపాటుకవర్స్‌మీదుగా భారీ షాట్లు ఆడిపరుగులు సాధించిన ఆతడి బ్యాటింగ్‌కు సలాం కొడుతున్నారు. అందువల్లే సెమీస్‌లో సూర్యను ఔట్‌చేయడమే మా టార్గెట్ అంటూ ఇంగ్లండ్ కెప్టెన్ జోస్‌బట్లర్‌పేర్కొన్నాడంటే సూర్య బ్యాటింగ్ తీరు ఏస్థాయిలో ఉందో అవగతం అవుతుంది.



# టి20 వరల్డ్‌కప్‌లో ఐసిసి బెస్ట్ మ్యాచ్‌లు ఇవే

**మెల్‌బోర్న్:** ప్రపంచకప్‌లో పోటీ జట్లమధ్యజరిగినా కూడా కేవలం సూపర్12దశలోనే మంచి ఉత్కంఠగా సాగాయి. ఈ ఏడాది మొదటిరౌండ్‌లోనే షాకింగ్‌ఫలితాలు వచ్చాయి. ఈదశలోనే వెస్టిండీస్ మెగా టోర్నీనుంచి నిష్క్రమించింది. రెండుసార్లు కప్పుగెలిచిన జట్టు కనీసం సూపర్12 దశకు కూడా చేరుకోలేకపోయింది. ఈదశలో సూపర్ 12దశలో బెస్ట్ మ్యాచ్‌ల జాబితాను విడుదలచేసింది. మొత్తం 8 మ్యాచ్‌ల వివరాలున్నాయి. ఐసిసి ప్రకటించిన జాబితాలో నెదర్లాండ్స్, సౌతాఫ్రికా మ్యాచ్ తొలి స్థానంలోఉంది. టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చరిత్రనుదృష్టిలో ఉంచుకుంటే ఈసారి జట్టుసెమీస్‌కు చేరకపోవడం అందరికీ పెద్దషాక్‌ఇచ్చింది. గ్రూప్‌దశలో చివరిమ్యాచ్‌లో సఫారీలు పసికూన నెదర్లాండ్స్ చేతిలో ఓటమిపాల్యయ్యారు. ఇక బెస్ట్‌మ్యాచ్‌ల జాబితాలో ఐసిసి తొలిర్యాంక్ ఇచ్చింది. తర్వాత భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌మధ్య జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌కు రెండోస్థానం వచ్చింది. విరాట్‌కోహ్లీ కెరీర్‌లోనే మంచి ఇన్నింగ్స్‌తో ఈమ్యాచ్‌ను గెలిపించాడు. ఐసిసి ప్రకటించిన ఎనిమిది ఉత్తమమ్యాచ్‌ల్లో తొలిరెండు స్థానాలు నెదర్లాండ్స్ సౌతాఫ్రికా,భారత్‌పాకిస్థాన్‌లు ఆక్రమించాయి.మూడోస్థానంలో ఇంగ్లం డ్‌పై ఐర్లాండ్ విజయం, పాకిస్తాన్‌తో జింబాబ్వే, బంగ్లాదేశ్ జింబాబ్వే, ఆరోస్థానంలో ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్, ఏడోస్థానంలో భారత్ దక్షిణాఫ్రికా, ఎనిమిదోస్థానంలో ఆస్ట్రేలియా న్యూజిలాండ్ మ్యాచ్‌లు నిలిచాయి.

# సెమీస్ మ్యాచ్‌కు ఇంగ్లండ్ జట్టుకు షాక్

## స్టార్ బ్యాటర్ డేవిడ్ మలాన్ ఔట్

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌చివరిఘట్టానికి చేరుకుంది. 12 జట్లతో ఆరంభమైన సూపర్12 ముగిసింది. గ్రూప్‌వన్, గ్రూప్2లలో టాప్2లో నిలి చిన మొత్తం నాలుగుజట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. గ్రూప్వన్‌నుంచి న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు చేరుకోగా గ్రూప్2నుంచి భారత్ పాకిస్థాన్ జట్లు సెమీస్‌చేరాయి. నవంబరు తొమ్మిదిన తొలిసెమీస్‌లో పాకిస్థాన్‌తో న్యూజిలాండ్ పదోతేదీ జరిగే సెమీస్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లండ్ పోటాపోటీ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈమ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్‌జట్టుకు భారీ షాక్‌తగిలింది. జట్టు స్టార్ బ్యాటర్ గాయంతో భారత్‌తోజరిగే మ్యాచ్‌లో ఆడే అవకాశం లేదు. సెమీస్‌కు చేరాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో శ్రీలంకతో ఇంగ్లండ్ తలపడిన సంగతి తెలిసిందే. స్టార్‌బ్యాటర్ ఈమ్యాచ్‌లోనే డేవిడ్ మలన్ గాయపడ్డాడు. గజ్జల్లో ఆతడికి గాయం కావడంతో మ్యాచ్‌మధ్యలోనే మైదానం వీడిపోయాడు. ఇంగ్లండ్ ఛేదనలో ఓపెనర్లు బోణీ చేసారు. ఓపెనర్లు పెవిలియన్‌కు చేరాక ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కుప్పకూలింది. కీలకసమయంలో మలాన్ రాకపోవడంతో వోక్స్‌లోకలిసి స్టోక్స్ ఇంగ్లండ్‌ను గెలిపించాడు.

## వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో అమ్మకాలతో 600 పాయింట్లకుపైగా సెన్సెక్స్ నష్టపోయింది. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో తిరిగి సూచీలు పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు మార్కెట్లను ముందుకు నడిపించాయి. ఉదయం సెన్సెక్స్ 61,188.13 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 234.79 పాయింట్లు పెరిగి 61,185.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.65 పాయింట్లు పెరిగి 18,202.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతీ సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి, నెస్లే ఇండియా వంటి షేర్లు పుంజుకున్నాయి. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి. బ్రిటానియా ఇండస్ట్రీస్ షేరు ఇంట్రాడేలో 10శాతానికిపైగా పెరిగింది. చివరికి 8.43శాతం లాభంతో రూ.4,125 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.92 వద్ద స్థిరపడింది.




# ట్విట్టర్ ఉద్యోగులకు గడువు ఇవ్వాల్సిందే



**న్యూఢిల్లీ, నవంబరు 7:** ట్విట్టర్‌లో భారీస్థాయిలో ఉద్యోగుల కోతపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఎలాన్ మస్క్ తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖండించారు. దీనివల్ల ప్రభావితమయ్యే ఉద్యోగులకు కొంత సమయం ఇచ్చి ఉండాల్సిందని తెలిపారు. "భారత్‌లో ట్విట్టర్ తమ ఉద్యోగుల్ని తొలగించిన తీరుని మేం ఖండిస్తున్నాం. మరో ఉద్యోగంలోకి మారేందుకు వారికి తగినంత సమయం ఇచ్చి ఉండాల్సింది" అని వైష్ణవ్ తెలిపారు.

# ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్

**న్యూఢిల్లీ, నవంబరు 7:** ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకు ఆఫ్ బరోడా (బిఒబి) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఆకర్షణీయ ఫలితాలు సాధించింది. జులై-సెప్టెంబరులో నికర లాభం 59శాతం పెరిగి రూ.3,313 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం కూడా రూ.20,271 కోట్ల నుంచి రూ.23,080 కోట్లకు పెరిగింది. నికర వడ్డీ ఆదాయం మరింత అధికంగా 34శాతం పెరిగి రూ.10,714 కోట్లకు చేరింది. నికర వడ్డీ మార్జిన్లు 0.48 శాతంమెరుగై 3.33 శాతానికి చేరింది. స్థూల మొండి బకాయిలు 8.11శాతం నుంచి 5.31 శాతానికి, నికర ఎన్‌పిఎలు 2.83శాతం నుంచి 1.16 శాతానికి దిగివచ్చాయి. మొండి రుణాలకు ప్రొవిజన్లు రూ.2,754 కోట్ల నుంచి భారీగా తగ్గి రూ.1,628 కోట్లకు పరిమితమయ్యాయి. కనీస మూలధన నిష్పత్తి 15.25 శాతంగా నమోదైంది. అదేవిధంగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు (ఐఒబి) ఫలితాలు కూడా అనుకున్న రీతిలో ఉన్నాయి. జులై-సెప్టెంబర్ లో నికర లాభం 33శాతంత పెరిగి రూ.501 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.376 కోట్లు మాత్రమే సాధించింది. మొత్తం ఆదాయం రూ.5,028 కోట్ల నుంచి రూ.5,852కోట్లకు చేరింది.





Ministry of Finance
Government of India

Azadi Ka Amrit Mahotsav


## GST పన్ను చెల్లింపుదారులకు గమనిక

రిటర్ను ఫైల్ చేయు ప్రక్రియలో
ఈ క్రింది ముఖ్యమైన మార్పులు చేయబడినవి:

- ☑ ప్రస్తుత కాల GSTR-1 ఫైల్ చేసేందుకు ముందుగా గత కాలపు GSTR-1 పన్ను కాలమునకు రిటర్నులను ఫైల్ చేయవలెను.
- ☑ తెలుపబడిన పన్ను కాలానికి GSTR-3B ఫైల్ చేసేందుకు మునుపు ప్రస్తుత కాలపు GSTR-1 ఫైల్ చేయవలెను.

GSTR-1 ఫారం అంటే ఏమిటి
ఫారం GSTR-1 అనగా ఫైల్ చేయబడిన నిష్క్రమ సరఫరాల జాబితా:
- QRMP పన్ను చెల్లింపుదారులకు త్రైమాసిక ప్రాతిపదిక
- ఇతర పన్ను చెల్లింపుదారులకు నెలవారీ ప్రాతిపదిక

GSTR-1 ను మీరు ఎప్పుడు ఫైల్ చేయాలి? *
- పన్ను చెల్లింపుదారులందరూ (QRMP పన్ను చెల్లింపుదారులు మినహా) GSTR-1 ను ప్రతీ తర్వాతి నెల 11వ తేదీన లేదా అంతకు మునుపు ఫైల్ చేయవలెను.
- పన్ను చెల్లింపుదారుల, ఫారం GSTR-1 ను తర్వాతి సంబంధిత త్రైమాసికానికి సంబంధించి 13వ తేదీన ఫైల్ చేయవలెను.



GST రిటర్ను ఫైలింగ్ వివరాల కోసం
దయచేసి స్కాన్ చేయండి

మరిన్ని వివరాలకు, CGST చట్టం, 2017 విభాగం 37(4) మరియు 39(10) ద్వారా చదువదగు నోటిఫికేషన్ నెం.18/2022-కేంద్రీయ పన్ను తేది 28.09.2022 మరియు GSTN అడ్వయిజరీ తేది 21.10.2022ను రెఫర్ చేయగలరు.

*GSTR-1 ఆలస్యంగా ఫైల్ చేసినట్లయితే ఆలస్యపు రుసుము విధించబడుతుంది.

cbc 15502/13/0015/2223

Central Board of Indirect Taxes and Customs
@cbic_india @cbicindia @cbicindia @CBIC INDIA @cbic www.cbic.gov.in


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14